మన సమగ్ర

# ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY








| రాజన్న సిరిసిల్ల | మంగళవారం | 28.04.2026 | సంపుటి : 01 | సంచిక : 112 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | TUESDAY | 28.04.2026 | Volume : 01 | Issue : 112 | Pages : 12 | Cost : 2/- |


# కేసీఆర్ పార్టీకే మనుగడ లేదు

## కొత్త పార్టీ సంగతి తర్వాత




**హైదరాబాద్:** కవిత కొత్త పార్టీ (తెలంగాణ రాష్ట్ర సేన) ఏర్పాటుపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. కొత్త పార్టీ సంగతి తరువాత, ముందు ఉన్న పార్టీ (బీఆర్ఎస్) ఉంటుందా ఊడుతుందా కేసీఆర్ పార్టీకే మనుగడ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి గతం ఉంది తప్ప, భవిష్యత్ లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం అప్పుడు వారు ఎలా మాట్లాడినా సహించారన్న ఆయన, అధికారంలో ఉన్న పదేళ్లు కూడా అలాగే మాట్లాడారని అన్నారు.కేసీఆర్ చావు నేనెందుకు కోరుకుంటా : కేసీఆర్ కుటుంబానికి, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలతో ఎలాంటి సంబంధాలు లేవని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబమంతా ఒక్కటేనని, రంగు, రుచి లేదని వ్యాఖ్యానించారు. వారు నటిస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్‌రెడ్డి విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కేసీఆర్ విశ్రాంతిలో ఉన్న ప్రజాప్రతినిధి అని, ఆయన చావును తానేందుకు కోరుకుంటానని సీఎం రేవంత్ అన్నారు. ఆయన ఆరోగ్యంగా ఉంటేనే తమకు మంచిదన్న రేవంత్ రెడ్డి, కేసీఆర్ మర మనిషో కాదో కుటుంబ సభ్యులకే తెలియాలన్నారు. వివక్ష లేని పాలన కాంగ్రెస్‌దని, తమకు ప్రతిపక్షమే లేదన్నారు.కేంద్రంపై ఒత్తిడి తెస్తాం : పీసీ ఘోష్ కమిషన్ నివేదికను హైకోర్టు తప్పుపట్టలేదని, కొన్ని సాంకేతిక లోపాలున్నాయని మాత్రమే చెప్పిందని అన్నారు. నివేదిక ఆధారంగా చర్యలు వద్దని కోర్టు చెప్పినట్లు తెలిపారు. కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ తర్వాతే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తామని పేర్కొన్నారు. సీబీఐ వివరాలు కోరితే అన్నీ ఇస్తామని, విచారణ మొదలైతే అన్నీ బయటకు వస్తాయని చెప్పారు. సీబీఐ విచారణ కోరితే కేంద్రం 48 గంటల్లో లోపల వేస్తామన్నారని సీఎం గుర్తు చేశారు. సీబీఐ విచారణ కోరినా కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడట్లేదు? అని, విచారణ కోసం కేంద్రం వద్దకు వెళ్తామని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసు కోర్టు పరిధిలో ఉందని తోసిపుచ్చారు.అసెంబ్లీ భవనాలకు నష్టం కలగకూడదు : పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ప్రాంగణం ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అసెంబ్లీ ప్రాంగణం భద్రతను పటిష్టం చేయాలని ఆదేశించారు. అసెంబ్లీ ప్రాంగణంలో చేపట్టాల్సిన పనులపై అంతకుముందు శాసన మండలి కాన్ఫరెన్స్ హాల్?లో సీఎం రేవంత్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు సూచనలు చేశారు. సభ గౌరవం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, మెంబర్స్‌కు మరింత ప్రైవసీ ఉండాలన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో మెంబర్స్ కోసం క్లబ్ ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంతంలో సభ్యుల కోసం వాకింగ్ ట్రాక్, క్రీడల కోసం ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. వచ్చే సమావేశాల నాటికి సెంట్రల్ హాల్ సిద్ధం కావాలన్నారు. హెరిటేజ్ భవనాలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

## రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావట్లేదు

### - మా ఎంపీలు ఉండుంటే రణరంగం సృష్టించేవాళ్లు



**హైదరాబాద్ :** తెలంగాణ ఏర్పాటు గురించి కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని మాజీ సీఎం కేసీఆర్ మండిపడ్డారు. ఆయన చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఒక్కమాట మాట్లాడలేదని, బీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభలో ఉండి ఉంటే రణరంగం సృష్టించేవాళ్లని హెచ్చరించారు. కాళేశ్వరంపై రాజ్యసభలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ మాట్లాడితే బీఆర్ఎస్ పక్షనేత సురేశ్ రెడ్డి గట్టిగా ఖండించారని గుర్తు చేశారు.రైతుల పరిస్థితి దిగజారిపోయింది : తెలంగాణ గురించి బీజేపీ ఎంపీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ నేతలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తనను ఎన్నోసార్లు, ఎంతో మంది మానసిక క్షోభకు గురిచేశారన్న కేసీఆర్, హైదరాబాద్ విషయంలో రాజీపడాలని సోనియాగాంధీ ఎన్నోసార్లు చెప్పారని గుర్తుచేశారు. సోనియా గాంధీ ఎన్నోసార్లు చెప్పినా తాను రాజీపడలేదని, అది తన చిత్తశుద్ధి అని స్పష్టం చేశారు. ప్రజలకు ఇన్ని కార్యక్రమాలు చేసినా ఎందుకు ఓడామో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. 60 లక్షల సభ్యత్వాలు ఉన్నా ఎందుకు ఓడిపోయామో ఆత్మ విమర్శ చేసుకోవాలన్న ఆయన రాశి కాదు వాసి ముఖ్యమన్నారు. రాజీనామా చేయమంటే పారిపోయారు : సింగరేణి కార్మికులకు అన్నీ చేసినా ఆ ప్రాంతంలో ఓడిపోయామన్న కేసీఆర్ కాంగ్రెస్ నేతలు అక్రమాలు, భూకబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలు విసుగు చెందారని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామా చేయాలంటే కిషన్‌రెడ్డి పారిపోయారని గుర్తుచేశారు.

## ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం

# ప్రమాణ స్వీకారం

### - హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 27 :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామంగా ఇద్దరు ప్రముఖులు ఎమ్మెల్సీలుగా (సోమవారం) ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొఫెసర్ కోదండరాం, మహ్మద్ అజారుద్దీన్ శాసనమండలి సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరై అభినందనలు తెలిపారు. అలాగే పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి అజారుద్దీన్ మాట్లాడారు.మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తా: మంత్రి అజారుద్దీన్ తాను కెప్టెన్ కాదని.. తమ కెప్టెన్ రేవంత్‌రెడ్డి అని మంత్రి అజారుద్దీన్ వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో క్లీన్‌బౌల్డ్ ఉండదని చెప్పుకొచ్చారు. రాజకీయాల్లో చూస్తూ, ఆడుకుంటూ వెళ్లాలని అన్నారు. తనకు పొలిటికల్ ఫ్యాన్స్ కంటే.. క్రికెట్ ఫ్యాన్స్ ఎక్కువ అని తెలిపారు. పొలిటికల్ ఫ్యాన్స్‌ను కూడా తాను పెంచుకుంటానని తెలిపారు. తనకు సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పెద్దలు తన కోసం చాలా చేశారని ప్రస్తావించారు. ప్రజల కోసం ఇంకా కష్టపడి పని చేస్తానని స్పష్టం చేశారు. మైనార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి మైనార్టీల కోసం చాలా సహాయం చేశారని తెలిపారు. ప్రత్యర్థి పార్టీలు ఏమైనా మాట్లాడటం సహజమని పేర్కొన్నారు.నాకు మంత్రి పదవిపై ఆశ లేదు: కోదండరాంతనకు మంత్రి పదవిపై ఆశ లేదని ఎమ్మెల్సీ కోదండరాం వ్యాఖ్యానించారు. పదవులు అనేవి శాశ్వతం కాదని స్పష్టం చేశారు. ఒకాయన తాను పోరాడాతానా లేదా అని అన్నారని.. తాను పోరాడి చూపిస్తానని చెప్పుకొచ్చారు. గతంలో తనపై అనేక కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయిన తన పని ఆగలేదని.. కొనసాగుతోందని స్పష్టం చేశారు. వివాదాస్పద సమస్యకు పరిష్కారం లభించిందని అన్నారు. లక్ష్యాలను ఎంచుకొని పనిచేస్తానని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యమకారుల సమస్యలు, ఆదివాసుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని అన్నారు. ఇప్పటివరకు చేస్తున్న పనిని సమర్థవంతంగా పూర్తి చేయడానికి తనకు ఎమ్మెల్సీ ఉపయోగపడుతుందని వెల్లడించారు. జయశంకర్‌కు ఇచ్చిన మాట ప్రకారం ముందుకు పోతానని తెలిపారు. గతంలో ఏ రకంగా తన జీవన శైలి ఉందో.. భవిష్యత్తులో కూడా అదేవిధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను నిలబడతానని.. వారికి ఎప్పుడు అందుబాటులో ఉంటానని కోదండరాం పేర్కొన్నారు.


## విద్యార్థులు ఒత్తిడిని జయించాలి



**విశాఖ:** పనిపై దృష్టిపెడితే ఒత్తిడి అధిగమించే అవకాశం ఉంటుందని క్రికెట్ దిగ్గజం, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ అన్నారు. నెట్స్‌లో ప్రాక్టీస్ చేయడం వల్లే తాను ఒత్తిడిని అధిగమించి క్రికెట్‌లో రాణించగలిగినట్లు చెప్పారు. ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలకు సచిన్ టెండూల్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విశాఖలోని ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. తనకెంతో ప్రత్యేకమైనదని సచిన్ అన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టిపెడితేనే ఒత్తిడి తగ్గుతుందని సూచించారు. తాను నెట్స్‌లో ప్రాక్టీస్ చేయడం వల్లే క్రికెట్‌లో అద్భుతాలు చేసినట్లు పేర్కొన్నారు. ఒత్తిడిని జయించడం మాములు విషయం కాదని.. చేసే పనిపై దృష్టిపెడితే అది సాధ్యమవుతుందని తెలిపారు. తన తండ్రి సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చారని, ఆయనకు చదువంటే ఎంతో ఇష్టమని సచిన్ చెప్పుకొచ్చారు.

## విద్యుత్ కొనుగోలు ఛార్జీలు

# తగ్గించేందుకు చర్యలు



**అమరావతి, ఏప్రిల్ 27:** విద్యుత్ కొనుగోలు ఛార్జీలు తగ్గించేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళి కలు సిద్ధం చేస్తోంది. యూనిట్ ధరను రూ.4. 60కు తగ్గించేలా కసరత్తు చేస్తోంది. సోమవా రం రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన విద్యుత్ శాఖపై సమీక్షా సమావేశం జరిగింది. రాష్ట్రంలో రెన్యూవ బుల్ ఎనర్జీ ఉత్పాదన పెంచడమే లక్ష్యంగా చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈవీ వాహనాల వినియోగంపై ప్రజల్లో విస్తృత స్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. ఇంధన రంగంలో పరిశోధనకు ప్రత్యేక ఎనర్జీ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.పీఎం సూర్య ఘర్, కుసుమ్ పథకాల అమలులో లక్ష్యాలు చేరుకునేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. విద్యుత్ వినియోగదారులకు, నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్రాన్స్‌మిషన్ నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంఓయూలు కుదుర్చుకోవాలని అధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.పీఎం కుసుమ్ సహా సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇప్పటికే కుదుర్చుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లోపు కార్యకలాపాలు ప్రారంభించేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలని వారికి ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖలతోపాటు ప్రజల్లో విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని.. అందుకోసం విద్యుత్ పొదుపు ఉపకరణాల వినియోగాన్ని ప్రోత్సహించేలా కార్యాచరణ రూపొందించాలని విద్యుత్ శాఖ అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## భారత్, న్యూజిలాండ్ సంబంధాల్లో

# ఇదో గొప్ప రోజు



**న్యూ ఢిల్లీ :** భారత్, న్యూజిలాండ్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్-న్యూ జిలాండ్ సంబంధాల్లో ఇదో గొప్ప రోజు అని, ఇది ఇరుదేశాల అభివృద్ధిని మరింత వేగ వం తం చేస్తుందని అన్నారు.“భారత్-న్యూజి లాండ్ భాగస్వామ్యంలో ఈ రోజు ఒక చారిత్రక ఘట్టంగా నిలిచిపోతుంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మన రెండు దేశాల అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుంది. ఇది మన మధ్య ఉన్న నమ్మకాన్ని, ఉమ్మడి విలువలను, ఆశ యాలను ప్రతిబింబిస్తోంది. ఈ ఒప్పందం వల్ల మన రైతులు, యువత, మహిళలు, ఎంఎస్ఎంఈలు, చేతివృత్తుల వారు, స్టార్టప్‌లు, విద్యార్థులు, ఆవిష్కర్తలకు ఎంతో మేలు చేకూరుతుంది. ఇది అభివృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుంది. సరికొత్త అవకాశాలను సృష్టిస్తుంది. వివిధ రంగాల్లో మన సమన్వయాన్ని మరింత బలోపేతం చేస్తుంది. న్యూజిలాండ్ పెట్టనున్న 20 బిలియన్ డాలర్లు (రూ.1.6 లక్షల కోట్లు) పెట్టుబడితో మన వ్యవసాయం, తయారీ, టెక్నాలజీ రంగాలకు మేలు జరుగుతుంది. ఇది ఇరుదేశాలకు మరింత సుసంపన్నమైన, చైతన్యవంతమైన భవిష్యత్‌కు మార్గాన్ని సుగమం చేస్తుంది” అని పేర్కొన్నారు.

# అంబర్‌పేట్ అగ్నిప్రమాదంలో అదుపులోకి వచ్చిన మంటలు




**హైదరాబాద్, ఏప్రిల్ 27:** నగరంలోని అంబర్‌పేట్ చౌరస్తాలో మహీంద్రా సర్వీసింగ్ సెంటర్‌లో సంభవించిన అగ్నిప్రమాదంలో మంటలు అదుపులోకి వచ్చాయని సికింద్రాబాద్ జోన్ అడిషనల్ డీసీపీ నరసయ్య వెల్లడించారు. ఇంకా పొగ క్లియర్ కావాల్సి ఉందన్నారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులతోపాటు అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకున్నారని వివరించారు. మొత్తం నాలుగు అగ్నిమాపక శకటాలతో ఈ మంటల ను అదుపులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ అగ్ని ప్రమాదంలో రెనాల్ట్ సర్వీసింగ్ సెంటర్లోని పరికరాలన్నీ కాలి బూడిదయ్యాయని తెలిపారు. వేసవికాలం నేపథ్యంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ అగ్ని ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నామని పేర్కొన్నారు.అలాగే ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదన్నారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. ఈ అగ్ని ప్రమాదంలో సిబ్బంది నిర్లక్ష్యం ఏమైనా ఉందా? అనే కోణంలో కూడా విచారణ జరుపుతున్నామని అడిషనల్ డీసీపీ నరసయ్య తెలిపారు. అగ్నిప్రమాదం కారణంగా.. ఈ సర్వీసింగ్ సెంటర్ వెనుక వైపు నివసిస్తున్న ప్రజలను మరో ప్రాంతానికి తరలించామన్నారు. వేసవికాలం అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా ఉందన్నారు. దీంతో ఇల్లు, కార్యాలయంలోని కరెంట్ వైరింగ్ తరచూ తనిఖీ చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు అడిషనల్ డీసీపీ నరసయ్య సూచించారు

## తెలంగాణను కాపాడుకునేందుకు మరోసారి

# తెగించి కొట్లాడుదాం




**హైదరాబాద్ :** మొన్న ఉద్యమ పార్టీగా.. ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కీర్తి మనది.! నిన్న అధికార పార్టీగా.. పదేళ్లపాటు రాష్ట్రాన్ని ప్రగతి పథాన నడిపించిన ఘనత మనది..!! నేడు ప్రధాన ప్రతిపక్ష పార్టీగా.. కోట్లాది ప్రజల పక్షాన దగాకోరు సర్కారు పైసమర శంఖం పూరించి తెలంగాణ గొంతుకగా నిలిచిన చరిత మనది..!! అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.ప్రజలతో విడదీయలేని పేగు బంధానికి ప్రతీక.. తెలంగాణ స్వీయ రాజకీయ అస్థిత్వ పతాక..” మన గులాబీ జెండా ” అని కేటీఆర్ అన్నారు. 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తమ శక్తినంతా ధారపోసి నిస్వార్థంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీ సైనికులందరికీ పేరుపేరునా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ జాతిపిత కేసీఆర్ సారథ్యంలో ఈ రెండున్నర దశాబ్దాల ప్రయాణంలోని ప్రతి పేజీ చారిత్రాత్మకం.. ప్రతి పోరాటం ప్రతిష్టాత్మకం..ప్రతి మలుపు ఓ చెరగని సంతకం అని అన్నారు. ఎన్నెన్నో త్యాగాలు, బలిదానాల పునాదుల మీద సాధించిన తెలంగాణ, కాంగ్రెస్ కబంధహస్తాల్లో విధ్వంసం అవుతున్న వేళ.. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన.. మరో ప్రతినబూనుదామని పిలుపునిచ్చారు. తెలంగాణను కాపాడుకునేం దుకు మరోసారి తెగించి కొట్లాడుదామని అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం.. మనమంతా పునరంకితం అవుదామని అన్నారు.

# తెలంగాణలో మరోసారి పెట్రోల్ కొరత! - బంకుల వద్ద బారులుతీరిన వాహనదారులు

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో మరోసారి పెట్రోల్, డీజిల్ కష్టాలు మొదలయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో పెట్రోల్, డీజిల్ కొరత ప్రజలను ఇబ్బంది పెడుతోంది. రాత్రి నుంచి పలు పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. పెట్రోల్, డీజిల్ కొరత వల్ల వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. స్టాక్ ఉన్న పెట్రోల్ బంకుల్లో పెద్ద సంఖ్యలో బారులు తీరారు. గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నో స్టాక్ బోర్డుల దర్శనం : హైదరాబాద్‌లో కొన్నాళ్లుగా సీఎన్‌జీ కొరత కొనసాగుతోంది. సీఎన్‌జీ కోసం బంకుల ముందు ఆటోలు బారులు తీరాయి. పలు జిల్లాల్లోనూ పెట్రోల్, డీజిల్ దొరకటం లేదని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాల్లోనూ పెట్రోల్ బంకుల్లో నోస్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. కొన్నిచోట్ల పెట్రోల్ లభ్యత ఉండగా, డీజిల్‌కు కొరత



ఉంది.సమస్యను త్వరగా పరిష్కరించాలని వేడుకోలు : రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో పెట్రోల్ కొరత ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. రాత్రి నుంచి అనేక పెట్రోల్ బంకుల్లో ఇంధనం అందుబాటులో లేకపోవడంతో బంకులు మూసివే శారు. దీంతో ఉద్యోగులు, ఇతర పనుల కోసం బయటకు వెళ్లాల్సిన వారు అసౌకర్యాన్ని ఎదుర్కొంటు న్నారు. మరికొన్ని పెట్రోల్ బంకుల్లో మాత్రమే ఇంధనం లభించడంతో ఆ బంకుల వద్ద వాహనదారులు బారులు తీరుతున్నారు. క్యూలో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇంధన సరఫరా సమస్యను త్వరగా పరిష్కరించాలని వాహనదారులు కోరుతు న్నారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా డీజిల్, పెట్రోల్ కొరతతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహబూబాబాద్ పట్టణంలో 12 పెట్రోల్ బంక్?లు ఉండగా ఉదయం నుంచి అన్ని బంక్?లలో నో స్టాక్ అనే బోర్డులు దర్శనమిస్తున్నాయి. దీంతో లారీలు, ట్రాక్టర్లు, రైతులు, వ్యాపారులు, క్రషర్ మిల్లులు, వరి కోత, మొక్క జొన్న నూర్పిడి యంత్రాల దారులు ఇబ్బందులు పడుతున్నారు. తమ వద్ద నిల్వ చేసుకున్న డీజిల్ అయిపోవడంతో వ్యవసాయ, ఆర్థిక కార్యకలాపాలు ఎక్కడికక్కడే ఆగిపోయాయని తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారుఅపోహలకు గురికావద్దు : తెలంగాణలో పెట్రోల్, డీజిల్, ఎల్?పీజీ గ్యాస్ సరఫరాకు నిల్వలు సమృద్ధిగా ఉన్నట్లు తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఎటువంటి అపోహలకు గురికావద్దని సూచించారు. రోజుకి 9,574 కిలో లీటర్ల పెట్రోల్, 14,457 కిలో లీటర్ల డీజిల్ మొత్తం 24,000 కిలో లీటర్ల పైగా పెట్రోల్, డీజిల్?లను బంకుల ద్వారా వాహనదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే వినియోగదారులకు 2 లక్షల 22 వేలకు పైగా ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లు డెలివరీ చేస్తున్నట్లు తెలిపారు. పెట్రోల్, డీజిల్ సరఫరా, గ్యాస్ డెలివరీలపై పౌర సరఫరాల శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1967 ను సంప్రదించాలని కోరారు.

## యూరియా ఆన్‌లైన్ విధానం ఎత్తేయాలి'

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 27 :** యూరియా ఆన్‌లైన్ విధానం ఎత్తివేయాలని, ఎరువుల బస్తాలకు ఇతర ప్రోడక్ట్ లింక్ చేయె ద్దని ఫర్టిలైజర్ పెస్టిసైడ్ సీడ్స్ డీలర్స్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఫర్టిలైజర్ షాపుల బంద్ సోమ వారం విజయవంతం అయింది. ఈ సందర్భంగా నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానం నుండి పెస్టిసైడ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి గడియారం సెంటర్ మీదుగా ర్యాలీగా వెళ్లి జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టర్ చంద్రశేఖర్ కు వినతిని అందజేసి మాట్లాడారు. రైతులు, డీలర్ల ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ చర్యలు కంపెనీలకు కొమ్ముకాసేలా ఉంటున్నాయన్నా రు. ఎరువుల స్టాక్ పాయింట్ నుండి దుకాణా నికి సరఫరా అయ్యే రవాణా ఖర్చులు భరిం చాలని, బడా కంపెనీల పెత్తనం తగ్గించాలని కోరారు.లింకు ప్రోడక్ట్ బలవంతంగా అంటగట్టడాన్ని నిలిపివేయాలన్నారు. రాష్ట్రవ్యాప్త ఎరువుల



దుకాణాల బంద్ కార్యక్రమంలో భాగంగా పెస్టిసైడ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహించిన కార్యక్రమానికి తిప్పర్తి, కనగల్, మునుగోడు, గుర్రంపోడు, మాడుగులపల్లి మండలాల నుంచి పెద్ద ఎత్తున డీలర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఫర్టిలైజర్ ఫెర్టిసైడ్స్ సీడ్స్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బండ శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి మధు, కోశాధికారి సుంకరి నాగరాజుగౌడ్, పగిడి విగ్నేష్, యాదగిరి రెడ్డి, ఉపేందర్, మహేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, శ్రీను, వెంకన్న, చంద్రమౌళి, నాగభూషణ్ పాల్గొన్నారు.

## పామాయిల్ సాగుపై దృష్టి సారించాలి: మంత్రి తుమ్మల



**ఖమ్మం జిల్లా, ఏప్రిల్ 27 :** రైతన్నల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎం తగానో కృషి చేస్తోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ( వ్యాఖ్యా నించారు. అన్నదాతలు పామాయిల్ సాగుపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. (సోమవారం) ఖమ్మం జిల్లాలో తుమ్మల నాగేశ్వరరావు పర్యటి ంచి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రఘు నాథపాలెంలోని రైతువేదిక వద్ద రైతు ముగింట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. రైతులను అన్నివిధాలుగా ఆదుకోవాలని శాస్త్రవే త్తలంతా కూడా గ్రామంలో ఉంటున్నారని తెలిపారు. రైతులకు యంత్రాలు అందజే యాలని తాము చూస్తున్నామని అన్నారు.ఎప్పుడు ఏ విత్తనం వేయాలో.. ఏ కాలంలో ఏ విత్తనం వేస్తే మంచిదనే విషయాలను శాస్త్రవే త్తలు చెబుతారని తెలిపారు. పామాయిల్ కూడా పండించాలని.. రఘునాథపాలెం మండలం తెలంగాణలోనే నంబర్ వన్‌గా ఉండాలని ఆకాంక్షించారు. పామాయిల్ సాగుకు సబ్సిడీ, రైతుబంధు వస్తోందని స్పష్టం చేశారు. పామాయిల్ పంట వేస్తే అంతరపంటలు వేయ్యొచ్చని... చెప్పుకొచ్చారు. కేంద్రప్రభు త్వం పెట్రోల్ కొరత తీసుకువస్తోందని.. తెలియకుండా రేట్లు పెంచుతుందని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# 25 ఏళ్ల గులాబీ పార్టీ ప్రస్థానం

**హైదరాబాద్ :** తెలుగు రాజకీయాల్లో ఆ మాటకొస్తే భారతదేశ రాజకీయాల్లో కేసీఆర్‌కు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఆయన ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ (గతం లో తెలంగాణ రాష్ట్ర సమితి - టీఆర్ఎస్) 25 ఏళ్లు పూర్తి చేసుకంది. ఈ పాతికేళ్ల ప్రస్థా నంలో గులాబీ పార్టీ ఎన్నో సంక్షోభాలను ఎదు ర్కొంది, మరెన్నో ఉన్నత శిఖరాలను సైతం అధిరోహించింది. 25 ఏళ్ల కేసీఆర్ పార్టీ సాధిం చిన విజయాలను గుర్తు తెచ్చుకుంటూనే.. ఆ పార్టీ ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులను కూడా ఓసారి సమీక్షించే ప్రయత్నం చేద్దాం. రాష్ట్ర సాధన.. అతిపెద్ద విజయం..ప్రత్యేక తెలం గాణ రాష్ట్రాన్ని సాధించడమే లక్ష్యంగా 2001, ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితి పేరిట కేసీఆర్ ఓ నూతన రాజకీయ పార్టీని ఏర్పాటు చేశారు. ఆరంభంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నప్పటికీ టీఆర్ఎస్ వెనక్కి తగ్గలేదు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆ పార్టీ కీలక పాత్ర పోషించింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ.. ప్రజల్లో ఉద్యమ జ్వాలను రగిల్చింది. కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఫలితంగా దిగొచ్చిన కేంద్రం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించింది. చివరకు 2014లో ప్రత్యేక రాష్ట్రంగా



తెలంగాణ ఏర్పాటైంది. ఇది టీఆర్ఎస్ సాధించిన అతిపెద్ద విజయం.పదేళ్ల పాలనలో తెలంగాణపై తనదైన ముద్ర.ఉద్యమ సారథి కేసీఆర్ తెలంగాణకు తొలి ముఖ్యమంత్రి అయ్యారు. ఉద్యమ పార్టీగా ప్రస్థానం మొదలుపెట్టిన టీఆర్ఎస్.. ఫక్తు రాజకీయ పార్టీగా మారింది. తెలంగాణ అవసరాలు గుర్తెరిగిన కేసీఆర్.. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతు బంధు, కళ్యాణ లక్ష్మీ లాంటి వినూత్న కార్యక్రమాలు, పథకాలతో ప్రజలకు మరింత చేరువయ్యారు. హైదరాబాద్ నగరం కూడా ఈ పదేళ్లలో వేగంగా అభివృద్ధి చెందింది. ఐటీ, ఫార్మా రంగాలు వేగంగా విస్తరించాయి. కేసీఆర్ పాలనలో గ్రామీణ ప్రాంతాల్లోనూ భూముల విలువ పెరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ రూపురేఖలు మార్చే ప్రయత్నం చేశారు. దాదాపు పదేళ్ల పాలనలో తెలంగాణపై తనదైన మార్క్‌ను చూపారు.బీఆర్ఎస్‌గా మారడంతో గట్టిదెబ్బ..తెలంగాణలో సాధించిన విజయాలతో పార్టీని దేశమంతటా విస్తరించాలని కేసీఆర్ ఆలోచన చేశారు. దీంతో టీఆర్ఎస్‌ను భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మార్చారు. అయితే 2023 ఎన్నికల్లో కేసీఆర్ పార్టీ ఓటమి పాలైంది. అయినా సరే చెప్పుకోదగ్గ సీట్లు సాధించింది. ఓటమి తర్వాత కేసీఆర్ ప్రజల ముందుకు రావడానికి ఇష్టపడలేదు. ఆ తర్వాత 2024 లోక్ సభ ఎన్నికల్లో గులాబీ పార్టీ అనూహ్యంగా ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. ఒకప్పుడు సారు.. కారు.. పదహారు అని నినదించిన గులాబీ శ్రేణులు ఈ ఫలితం దెబ్బకు డీలా పడ్డాయి. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌కు ఆశించిన ఫలితాలు రాలేదు.ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, లిక్కర్ స్కామ్, గొర్రెల పంపిణీలో అవకతవకలు మొదలైన వాటిని అధికార కాంగ్రెస్ హైలెట్ చేసింది. వీటి వల్ల బీఆర్ఎస్ ప్రతిష్ట దెబ్బతింది. గులాబీ పార్టీలోని కీలక నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర పార్టీల్లోకి వెళ్లారు.కవిత పార్టీతో ఇబ్బందేనా..?ఇవన్నీ ఒక ఎత్తు అయితే.. లిక్కర్ స్కామ్ ఆరోపణలతో అరెస్టయ్యి, జైలుకు వెళ్లిన కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ కీలక నేతల్లో ఒకరైన కవిత పార్టీని వీడి సొంతంగా పార్టీని ఏర్పాటు చేయడం మరో ఎత్తు. తెలంగాణ రాష్ట్ర సేన పేరిట పార్టీ పెడుతున్నట్లు ప్రకటించిన ఆమె.. స్వయంగా తన తండ్రిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణ అస్థిత్వాన్ని బీఆర్ఎస్ వదులుకుంటే.. దాన్ని కవిత అందిపుచ్చుకునే ప్రయత్నంలో ఉన్నారు. మొదట్లో హరీశ్ రావు, సంతోష్ రావులను టార్గెట్ చేసిన కవిత.. ఆ తర్వాత తన అన్న కేటీఆర్, తండ్రి కేసీఆర్‌పైనా విమర్శలు గుప్పిస్తున్నారు. బీఆర్ఎస్ శ్రేణులు ఆమెకు కౌంటర్ ఇస్తున్నప్పటికీ.. సామాన్య ప్రజలను కవిత పార్టీ ఎలా ప్రభావితం చేస్తుంది? ఎంత ప్రభావితం చేస్తుందనేది కీలకంగా మారింది.

# చివరి దశకు హైదరాబాద్ మెట్రో స్వాధీన ప్రక్రియ - ప్రభుత్వ సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలపై పీటముడి

**హైదరాబాద్:** ప్రైవేట్ నిర్వహణలో ఉన్న హైదరాబాద్ మెట్రో రైలు ఫస్ట్ ఫేజ్ ప్రాజెక్ట్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియ కీలక దశకు చేరింది. ఎల్ అండ్ టీ మెట్రో రైలు (హైదరాబాద్) లిమిటెడ్‌కు చెందిన 100 శాతం ఈక్విటీ కొనుగోలుకు సంబంధించి షేర్ పర్చేజ్ అగ్రిమెంట్(ఎస్‌పీఏ)పై ఎల్ అండ్ టీ సంస్థ, హెచ్ఎంఆర్ఎల్(హైదరాబాద్ మెట్రో రైల్ లిమి టెడ్) సంతకాలు చేయడమే మిగిలింది. ఒకటి రెండు రోజుల్లో ఇందుకు సంబంధించిన ప్రక్రి య పూర్తవుతుందని, అప్పుడు మెట్రో ప్రభు త్వపరం కానుందని అధికారవర్గాలు చెబుతు న్నాయి.బకాయిలపై సంప్రదింపులు: మెట్రో రైలు ప్రభుత్వపరం కావడంలో వాటా కొను గోలు ఒప్పందం (షేర్ పర్చేజ్ అగ్రిమెంట్) కీలకం. ఇందులో ఎంత ధరకు వాటాలు కొంట న్నారనే సమాచారం, ప్రభుత్వానికి బకాయిప డిన ట్యాక్సులకు సంబంధించి ఇండెమ్నిటీ ఇవ్వడం, ఉద్యోగుల శాలరీలు, హెచ్ఆర్ పాలసీ అంశాలు,



ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఓ అండ్ ఎం) కార్యకలాపాలకు సంబంధించిన విషయాలు, లోన్లు, ఎస్క్రో అకౌంట్ల సమాచారం ఉంటుంది. వీటన్నింటికి సంబంధించి ఒప్పం దాలపై ఇరుపక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చిన ట్లయితే సంతకాలు అయిపోతాయి. అయితే కార్మిక శాఖ, టీజీఎస్పీడీసీఎల్, జీహెచ్ఎంసీకి (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) కలిపి బకాయి పడిన రూ.379.19 కోట్లకు సంబంధించి ఇంకా సంప్రదింపులు నడుస్తు న్నాయి.పేరు మార్పునకు మరింత సమయం : మెట్రో ప్రాజెక్టు వందశాతం ప్రభుత్వ ఆధీనం లోకి వచ్చినప్పటికీ రెండు మూడు నెలల వరకు ఎల్ అండ్ టీ ఎంఆర్‌హెచ్ఎల్ పేరుతోనే కొనసాగుతుంది. తక్షణం పేరు మార్చడం సాధ్యం కాదని అధికారులు చెబుతున్నారు. రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌కు కొత్త పేరును ప్రతిపాదించి, అక్కడ ఆమోదించిన తర్వాత మాత్రమే పేరు మారుతుంది.అప్పటి లెక్కలు మారాయి ఇలా :మెట్రోరైలు మొదటిదశ ప్రాజెక్ట్ స్వాధీనంలో భాగంగా రూ.13,000 కోట్ల అప్పు రూ.2 వేల కోట్ల ఈక్విటీని ఎల్‌అండ్‌టీ సంస్థకు చెల్లించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.అప్పటికీ ఇప్పటికీ లెక్కలు మారాయి. ఏప్రిల్ 30 నాటికి ప్రాజెక్ట్ అప్పు రూ.13, 615కోట్లకు చేరింది. మిగిలిన రూ.1,385 కోట్లను ఈక్విటీగా చెల్లించేందుకు ప్రభుత్వం జీవో జారీ చేసింది.ఏడాది పాటు ఎల్‌అండ్‌టీ ఉద్యోగుల కొనసాగింపు : మెట్రోరైలు ప్రాజెక్టు స్వాధీనం అనంతరం నిర్వాహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఎల్‌అండ్‌టీ ఎంఆర్‌హెచ్ఎల్ ఉద్యోగులు 115 మందిం తీసుకుంది. గిట్టుబాటు అయ్యాలా వేతనాల ఖర్చు రూ.24.3 కోట్లు హెచ్ఎంఆర్ఎల్(హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్) స్వయంగా భరించాలని నిర్ణయించింది. హైదరాబాద్ మెట్రో కార్యకలాపాలపై సూచనలు, సలహాల కోసం 6 నెలల కాలానికి ఎల్‌అండ్‌టీకి చెందిన సీనియర్ ఎక్స్‌పీరియన్స్ ఆఫీసర్ స్థాయిలోని 7 సేవలను పొందాలని నిర్ణయించారు. ఖర్చులను ఎల్‌అండ్‌టీ భరించనుంది.

## బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం.. కేటీఆర్, హరీశ్‌రావు భావోద్వేగ ట్వీట్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 27 :** తెలంగాణ రాజకీయ యవనికపై అలుపె రుగని పోరాట పటిమతో, స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన భారత రాష్ట్ర సమితి నేటితో 25 వసంతాలను పూర్తి చేసుకుని, 26వ ఏట అడుగుపెడుతోంది. ఈ మైలురాయిని పురస్కరించుకుని ఆ పార్టీ అగ్రనేతలు, మాజీ మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, తన్నీరు హరీ శ్‌రావు సామా జిక మాధ్యమం ఎక్స్ వేదికగా కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌ది విప్లవం: కేటీఆర్‌బీఆర్ఎస్ రాజకీ య పార్టీ కాదని.. ఓ విప్లవమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కేటీఆర్ తన సందేశంలో బీఆర్ఎస్ ప్రస్థానాన్ని ఒక మహోజ్వల విప్లవం గా అభివర్ణించారు. నెత్తురు మండి ఒక జాతి ఎత్తిన జెండాగా, స్వీయ




రాజకీయ అస్తిత్వ పతా కం నేటికి 25 వసంతాల మైలురాయిని అధిగ మించిందని పేర్కొన్నారు. సిల్వర్ జూబ్లీ ముగిం పు వేడుకల సందర్భంగా కార్యకర్తలకు, సోషల్ మీడియా వారియర్లకు, అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ ఓ రాజకీయ పార్టీ మాత్రమే కాదని, అది ఒక విప్లవమని, తెలంగాణ అస్తిత్వం కోసం మళ్లీ పునరంకితం కావాల్సిన సమయం వచ్చిందని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## అషురెడ్డి కేసులో షాకింగ్ ట్విస్ట్.. సూసైడ్ బెదిరింపుల ఆరోపణలు




**హైదరాబాద్, ఏప్రిల్ 27 :** ప్రముఖ సినీనటి, బిగ్‌బాస్ ఫేమ్ అషురెడ్డి కేసులో కొత్త మలుపులు చోటు చేసుకుంటున్నాయి. బాధితుడిగా చెప్పుకొంటున్న ధర్మేంద్ర ఇచ్చిన వివరాల ప్రకారం.. ఈ వ్యవహారం ప్రేమ, డబ్బు లావాదేవీలు, బెదిరింపుల వంటి అంశాల చుట్టూ తిరుగుతోంది. తనపై కేసు పెడితే ఆత్మహత్య చేసుకుంటానని బాధితుడు ధర్మేంద్రను గతంలో బెదిరించినట్లు ఆమెపై ఆరోపణలు ఉన్నాయి. తనను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసినట్లు కూడా బాధితుడు పేర్కొన్నారు. సూసైడ్ చేసుకుంటానని హెచ్చరించిందని అన్నారు. అషురెడ్డి గతంలో రెండుసార్లు ఆత్మహత్యాయత్నం కూడా చేసినట్లు చెప్పారు.ఆర్థిక కోణం..ఈ కేసులో డబ్బు లావాదేవీలు కీలకంగా మారాయి. ఇండియాలోనే కాకుండా యుకేలో కూడా లోన్లు తీసుకున్నట్లు తెలిపారు. ఆ డబ్బును అషురెడ్డి కోసం ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. అప్పులు పెరగడంతో వాటిని తిరిగి అడగటం ప్రారంభించానని చెప్పారు. అయితే, డబ్బు అడిగిన ప్రతిసారీ.. ఆమె ఆత్మహత్య దిగిందని ఆరోపించారు.పోలీసుల చర్యలు..అనంతరం ఈ కేసులో అసలు నిజాలు బయటపడే అవకాశం ఉంది.

# ఇందిరమ్మ ఇళ్లపై సర్కార్ స్పెషల్ ఫోకస్.. జూన్ నాటికి లక్ష గృహప్రవేశాలే లక్ష్యం, అర్హుల గుర్తింపు వేగవంతం

**హైదరాబాద్:** తెలంగాణలోని నిరు పేదలకు సొంత గూడు కల్పి ంచటమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవే శపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం, భూ సమస్యల పరిష్కారానికి ఉద్దేశించిన భూ భారతి అమలుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి యుద్ధప్రా తిపదికన సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల్లో ప్రజాప్రతిని ధులు లేవనెత్తిన రెవెన్యూ, గృహనిర్మాణ సమస్యలకు పరిష్కారం కనుగొంటామని ఇచ్చిన హామీ మేరకు మంత్రి ఈ ప్రత్యేక భేటీలకు శ్రీకారం చుట్టారు. ఉదయం నిజామాబాద్, మధ్యాహ్నం ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల సమీక్షలు హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో



ఏర్పాటు చేశారు. ఈ సమావేశాల్లో జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు పాల్గొని క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో అసంపూ ర్తిగా ఆగిపోయిన సుమారు 35,200 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు ప్రక్రియపై ప్రభుత్వ నుంచి ఒక స్పష్టతకు రానుంది. ఎవరికీ కేటాయించని ఈ ఇళ్లను ఇందిరమ్మ పథకం మొదటి విడతలోని ఎల్-2 జాబితాలోని లబ్ధిదారులకు అందజేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. దీనివల్ల వృథాగా ఉన్న ఇళ్లు వినియోగంలోకి రావడమే కాకుండా, పేదలకు తక్షణమే ఆశ్రయం లభిస్తుంది. అదేవిధంగా, ఇందిరమ్మ పథకంలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం సజావుగా సాగేలా చూడా ని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షల్లో కీలక చర్చ జరగనుంది. ధరణి, ఇతర భూ సమస్యల వల్ల ఇబ్బంది పడుతున్న రైతులకు భరోసా - చేయనున్నారు. ఇక ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన వారు అనర్హుల జాబితా ఎల్-3లోకి వెళ్లడంపై వచ్చిన ఫిర్యాదులను రీ-వెరిఫికేషన్ చేయాలని మంత్రి నిర్ణయించారు. జూన్ మొదటి వారానికల్లా లక్ష ఇందిరమ్మ ఇళ్లకు గృహ ప్రవేశాలు చేయించాలనే పట్టుదలతో ఉన్న ప్రభుత్వం..

# కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణను శుభిక్షంగా మార్చిన ఘనత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని

● పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు.





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 27:**పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ ఆసుపత్రి సమీపంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను పార్టీ శ్రేణులతో కలిసి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించి శుభిక్షంగా మార్చిన ఘనత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని అన్నారు. అలాగే, ఏప్రిల్ 26 తేదీ క్యాలెండర్‌లో ఒక సాధారణ రోజు మాత్రమే కాకుండా కోట్లాది మంది ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం ఎన్నో త్యాగాలు జరిగాయని, ముఖ్యమంత్రి కెసిఆర్ పోరాట ఫలితంగా రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు. మాలిదశ ఉద్యమ సమయంలో కెసిఆర్ పిలుపు మేరకు వేలాదిమంది ప్రజలు రోడ్లపైకి వచ్చి "జై తెలంగాణ" నినాదాలతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని గుర్తుచేశారు. సాధించిన తెలంగాణను చీకటి నుంచి వెలుగులోకి తీసుకువచ్చిన నాయకత్వం కెసిఆర్‌దేనని అన్నారు.

రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా BRS పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**మన ప్రజావాణి / ఏప్రిల్ / 27 బూర్గంపహాడ్ / మండలం** బూర్గంపహాడ్ మండలం ఉప్పు సాక BRS పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ధరవత్. రామకృష్ణ గారి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ సాభ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ గారు మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు కెసిఆర్ అని, తెలంగాణ సాధించిన పార్టీగా దీ=ా పార్టీ చరిత్ర లో నిలిచి పోతుంది అని కొనియాడారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పార్టీ నాయకులకు స్వీట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమం లో BRS గ్రామ శాఖ అధ్యక్షులు దారావత్. రామకృష్ణ, వార్డు మెంబర్లు దారావత్. రాంబాబు, అజామిరా, బాబురావు, మరియు పార్టీ నాయకులు, సపవత్. కృష్ణ గారు, దోమల స్వామినాదం, భూక్యా ప్రసాద్, దారావత్. గోపి కృష్ణ, దారావత్. సక్రు, భూక్యా. రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## కేరళ రాష్ట్రంలో మధ్యాహ్న భోజన కార్మికులకు అమలు చేస్తున్నట్లుగా రూ.13,500 గౌరవ వేతనం తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయకపోతే, జూన్ 12, 2026 నుండి పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడతామని ఏఐటీయూసీ తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ హెచ్చరించింది.



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 27**ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో పాలు, అల్పాహారం అందిస్తామని ప్రకటించడం స్వాగతించదగిన విషయం. అయితే, మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల పెంపుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన నిత్యవసర సరుకులు, వంట సామగ్రి పాఠశాలలు ప్రారంభానికి ముందే అందించాలని డిమాండ్ చేశారు. అల్పాహారం పాత విధానంలో రూ.10.50 కేటాయింపుతో, పాలు వేడి చేయడానికి 25 పైసలు, రాగి జావా కోసం 25 పైసలు వంటి పద్ధతులు కొనసాగితే ఈ పథకం విఫలమవ్వుతుందని తెలిపారు. అలాగే, బిల్లులను ఆరు నుంచి ఏడు నెలలకోసారి చెల్లించడం వల్ల పథకం అమలు దెబ్బతింటుందని పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో అల్పాహారం బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల మాదిరిగా అల్పాహారం, పాలు, మధ్యాహ్న భోజనానికి అవసరమైన అన్ని సరుకులను ప్రభుత్వం నేరుగా సరఫరా చేయాలని, అలాగే రూ.13,500 గౌరవ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పాఠశాలలు ప్రారంభమైన రోజునుంచే రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రతిభావంతులని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, గత రెండు విద్యా సంవత్సరాల్లో ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన ఫలితాలు ఎక్కడ సాధించామో ముఖ్యమంత్రి వివరించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలను ప్రోత్సహించే విధానాలు కొనసాగితే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి మారదని విమర్శించారు. ప్రాథమిక విద్యను (1వ తరగతి నుండి 5వ తరగతి వరకు) పూర్తిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అందరి పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివే విధంగా విధానాలు తీసుకురావాలని సూచించారు. డిగ్రీ స్థాయిలో కూడా విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చేరకపోవడం ఆందోళనకరమని, దీనిపై ప్రభుత్వం దృష్టి సారించి సమగ్ర ప్రక్షాళన చేపట్టాలని కోరారు.

## శాయంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు:





**ప్రజావాణి శాయంపేట:**మండల కేంద్రంలోని 27వ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గండ్ర జ్యోతి-వెంకటరమణారెడ్డి గార్ల నాయకత్వంలో ప్రతి ఒక్క కార్యకర్త సమన్వయంతో పని చేస్తూ రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం గంగుల సరస్వతి -మనోహర్ రెడ్డి గార్ల పెళ్లిరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, గ్రామశాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, కోశాధికారులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, వివిధ సంఘాల అధ్యక్షులు, రైతుబంధు సమితి నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్లు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 27** ఎఫ్ఏక్యూ ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం స్వీకరణ తూకం, తేమ కొలతలు సక్రమంగా నిర్వహించి వెంటనే రశీదులు ఇవ్వాలి సుల్తానాబాద్ మండలంలోని సుగ్లాంపల్లి ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ రైతుల నుండి ధాన్యం కొనుగోలు పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. సోమవారం సుల్తానాబాద్ మండలంలోని సుగ్లాంపల్లి ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్ (రాజ)ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా సందర్శించి, కొనుగోలు ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు తీసుకువచ్చే ధాన్యం తప్పనిసరిగా ఎఫ్ఏక్యూ (ఫాక్ - ఫెయిర్ అవేరేజ్ క్వాలిటీ ) ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం, తేమ శాతం కొలతలు పారదర్శకంగా, కచ్చితంగా నిర్వహించాలని, ఎలాంటి ఆలస్యం లేకుండా రైతులకు వెంటనే రశీదులు ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా, ధాన్యాన్ని మిల్లులకు తరలించే ప్రక్రియలో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ఓపీఎంఎస్ (OPMS)లో వివరాలు సకాలంలో నమోదు చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్ ఇంచార్జ్‌లకు తెలిపారు. ఈ తనిఖీలో డి.ఎం. శ్రీకాంత్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముత్తారం మండలం పోతారం గ్రామంలో 59 సర్వే నంబరులో అక్రమ పట్టాల జారీపై ఆగ్రహం



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి , ఏప్రిల్ 27:**ముత్తారం మండలం పోతారం గ్రామంలోని సర్వే నంబర్ 59లో భూమి లేని వ్యక్తులకు అక్రమంగా పట్టాలు జారీ చేయడంపై స్థానిక రైతులు మరియు దళిత నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను మాట్లాడుతూ, గత 80 సంవత్సరాలుగా తమ తాతలు, తండ్రుల కాలం నుండి 48 మంది రైతులు ఆ భూమిలో సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. అయితే అసలైన అర్హులైన రైతులకు పట్టాలు ఇవ్వకుండా, భూమి లేని అపరిచితులకు పట్టా పాస్‌బుక్స్ జారీ చేయడం అన్యాయమని ఆయన మండిపడ్డారు. తేదీ 27-04-2026న పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌ను ప్రజావాణి కార్యక్రమంలో కలిసి తమ సమస్యను వినిపించినట్లు తెలిపారు. వెంటనే జిల్లా కలెక్టర్, మంథని ఆర్డీవో, ముత్తారం ఎమ్మార్వో చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే, త్వరలోనే పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పోతారం గ్రామానికి చెందిన 48 మంది రైతులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

- అసాధ్యం కానిదాన్ని సుసాధ్యం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దే.
- 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ ఎగరవేసిన జెండా ఇప్పటికీ రెపరెపలాడుతుంది.
- పార్టీ జిల్లా కార్యాలయంలో టిఆర్ఎస్ సంబరాలు.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27బీ**తెలంగాణ ఆత్మగౌరవం కోసం , అసాధ్యమని అనుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సుసాధ్యం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే. 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ ఎగురవేసిన గులాబీ జెండా తదనంతరం రాజకీయ పార్టీగా అభివృద్ధి సాధించిన తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి ఐ..రాష్ట్రాన్ని అనేక రంగాలలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిపి దేశానికే ఆదర్శవంత రాష్ట్రంగా సంక్షేమ పథకాలు తెచ్చి కొన్ని అనివార్య కారణాలవల్ల , కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీల వలన మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓటమికి గురి కావడం జరిగింది. కానీ రానున్న రోజులలో బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి ప్రతి ఒక్కరం కంకణ బద్ధులమై పనిచేస్తామని , సోమవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేసిన అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్ , బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ , బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి , మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య , కౌన్సిలర్ చీమల రాజు సీనియర్ నాయకులు ఇట్ట బోయిన గోపాల్ , చెన్న మహేష్ , శెట్టి బాలయ్య , కాజా అజీముద్దిన్,తాడూరు బిక్షపతి , ఎన్నబోయిన జాంగిర్ , రత్నపురం పద్మ , ఎండి ఇస్మాయిల్ , పెంట నితీష్ , ఎర్రోజు నరేష్ , కొత్త సత్యం,గడ్డం యాదగిరి,సైదులు , విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ దేవాలయంలో మంత్రి అడ్లూరి, పొనుగోటి ప్రత్యేక ప్రార్థనలు



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి ఏప్రిల్ 27 (ప్రజావాణి):**తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాస్ రావు (బాపు) సోమవారం పంజాబ్ రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం అమృత్‌సర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు సిక్కుల పవిత్ర పుణ్యక్షేత్రమైన స్వర్ణ దేవాలయాన్ని (గోల్డెన్ టెంపుల్) దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సంక్షేమం, శాంతి, సౌభ్రాతృత్వంతో విరాజిల్లాలని వారు ఈ సందర్భంగా మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయ మర్యాదల ప్రకారం మంత్రికి, శ్రీనివాస్ రావుకు అక్కడి నిర్వాహకులు సాదర స్వాగతం పలికారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**ప్రజావాణి శాయంపేట:** మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి గారు హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్. రామచంద్ర రావు పార్టీ పట్ల అపారమైన నిబద్ధతతో పనిచేస్తూ, కార్యకర్తలకు మార్గదర్శకుడిగా నిలుస్తున్నారని అన్నారు. పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని మరింత బలపర్చే దిశగా ఆయన నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అలాగే ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలతో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, యువ మోర్చ జిల్లా నాయకులు లాడే శివ, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబిసి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు,గిద్దమరి సురేష్ మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, ఉపాధ్యక్షులు కోమటి రాజశేఖర్, కార్యదర్శి మేకల సుమన్, బత్తుల రవి భూత్ అధ్యక్షులు కడారి చంద్రమౌళి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరి దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మన ప్రజావాణి చొప్పదండి నియోజకవర్గం ఏప్రిల్ 27:**గంగాధర మండలం చెర్లపల్లి(ఆర్) గ్రామంలో కరీంనగర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (కేడీసీఎంఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు స్థానిక సర్పంచ్ ఎట్టెపు కనుకయ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడాతూ, వరి ధాన్యం దళారులకు అమ్మకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బైరిశెట్టి సంపత్, ఉప సర్పంచ్ నేరళ్ళ అయిలయ్య, కాంగ్రెస్ నాయకులు సాగి అజయ్ రావు, దూలం అంజనేయులు, గడ్డం అంజయ్య, వార్డ్ సభ్యులు, రైతులు, కొనుగోలు కేంద్రం నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ పట్టనందుకున్న ప్రభుత్వ విప్ కూతురు బీర్ల అరుంధతి...

● హర్షం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు స్నేహితులు.






**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27ం:**ప్రముఖ విద్యాసంస్థ అయిన కామినేని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజీలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ఆయన సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ అనితల ప్రథమ పుత్రిక అయిన బీర్ల అరుంధతి ఎంబీబీఎస్ విద్యను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఘనంగా పట్టాభిషేక వేడుక గ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్ని సోమవారం రోజు నిర్వహించ బడింది. ఈ వేడుకలో కళాశాల ప్రిన్సిపాల్ , అధ్యాపకులు , అతిథులు పాల్గొని విద్యార్థుల కృషిని అభినందించారు. బీర్ల అరుంధతి తన విద్యాభ్యాసం లో చూపిన పట్టుదల , కృషి , అంకితభావం ద్వారా ఎంబీబీఎస్ పట్టాను అందు కున్నారు. ఆమెకు పట్టా ప్రదానం చేసిన సందర్భంగా వేదికపై అతిథుల చేతుల మీదుగా సర్టిఫికేట్ అంద జేయడం జరిగింది. ఈ సందర్భంలో కుటుంబ సభ్యులు , స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ అరుంధతిని అభినందించారు. వైద్య విద్య పూర్తి చేయడం ద్వారా సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో ఆమె ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.భవిష్యత్తులో ఒక మంచి వైద్యురాలిగా ప్రజలకు సేవలందించాలని తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ ఘన విజయంతో బీర్ల అరుంధతి తల్లీ తండ్రులు బీర్ల అయిలయ్య అనిత లకు , కుటుంబ సభ్యులకు , సన్నిహితులకు గర్వ కారణంగా నిలిచారు.

# పెట్రోల్ బంక్ యజమాని నిర్లక్ష్యం -- ప్రయాణికునికి తీవ్ర గాయాలు

- బంక్ ప్రవేశం ఎదుట ప్రమాదకర వైర్ కట్టిన యజమాని..
- ప్రయాణికుని మెడకు తగిలి తీవ్ర గాయాలు.
- నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు.
- అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు.





**తిరుమలాయపాలెం, ప్రజావాణి:**తిరుమలాయపాలెం మండలంలోని బీరోలు వద్ద ఉన్న పెట్రోల్ బంక్ యజమాని నిర్లక్ష్యం ఒక వ్యక్తి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టిన ఘటన తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రజల భద్రతను పూర్తిగా విస్మరించిన ఈ చర్యపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఆదివారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో, దమ్మాయిగూడెం నుండి బచ్చోడు వైపు ప్రయాణిస్తున్న నందిపాటి ఉపేందర్, బంక్ ముందు ఏర్పాటుచేసిన ప్రమాదకర వైర్ కారణంగా గాయపడ్డాడు. పెట్రోల్ అయిపోయిందని చెప్పుకుంటూ, వాహనాలు లోపలికి రాకుండా చేయడానికి బంక్ ప్రవేశం ఎదుట వైర్ కట్టినట్లు సమాచారం.అయితే ఆ వైర్ స్పష్టంగా కనిపించకపోవడం, ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్ల, ఉపేందర్ వెళ్తుండగా అది నేరుగా అతని మెడకు తగిలి తీవ్ర గాయాలకు దారితీసింది. ఇది ఒక ప్రమాదం మాత్రమే కాదు, నిర్లక్ష్యానికి పరాకాష్టగా భావిస్తున్నారు.ఇలాంటి చర్యలు ప్రజల ప్రాణాలతో ఆటలాడటమే అని స్థానికులు మండిపడుతున్నారు. బంక్ ప్రవేశం వద్ద ఈ విధంగా ప్రమాదకరంగా వైర్ కట్టడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇటువంటి సంఘటనలు జరుగుతున్నప్పటికీ, సంబంధిత అధికారుల పర్యవేక్షణ ఎక్కడుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గాయపడిన ఉపేందర్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, బంక్ యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రజల భద్రతను కాపాడాల్సిన బాధ్యత ఉన్న పెట్రోల్ బంక్ యాజమాన్యం ఇలాంటి నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

## మహిళల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించిన షీ టీమ్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 27 పెద్దపల్లి:** రామగుండం సీపీ ఆదేశాల మేరకు పెద్దపల్లి షీ టీమ్ వారు రాఘవాపూర్ గ్రామంలో 100 రోజుల పనిలో పాల్గొనే కార్మికులకు ప్రజా పాలన --ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీమ్ ఎస్ఐ లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత, చిన్నారుల రక్షణపై ముఖ్య సూచనలు చేశారు. మహిళలపై జరుగుతున్న వేధింపులు, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్ అంశాలపై అవగాహన కల్పించారు.మహిళల భద్రత కోసం బస్టాండ్లు, ప్రధాన చౌరస్తాలు, కాలేజీల వంటి జనసమ్మర్ధ ప్రాంతాల్లో షీ టీమ్ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురైతే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యను తెలియజేయాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.అలాగే సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ మోసాలు, లోన్ యాప్‌ల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930 (సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్) నంబర్‌కు సమాచారం ఇవ్వాలని చెప్పారు. మహిళలకు ఏదైనా ప్రమాదం లేదా బెదిరింపులు ఉన్నట్లయితే వెంటనే 100/112 నంబర్లకు డయల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, రాఘవాపూర్ సర్పంచ్ తాడిచెట్టి చామంతి మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో జనగణన--2027 శిక్షణ ప్రారంభం

● సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లకు 3 రోజుల ప్రత్యేక శిక్షణ.







**కొండాపూర్ ఏప్రిల్ 27 (ప్రజావాణి):**మండలంలో జనగణన 2027 కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించేందుకు నియామకమైన సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లకు 3 రోజుల శిక్షణా కార్యక్రమం నేడు ఘనంగా ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమం స్థానికంగా ఉన్న సంయుక్త ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం ప్రారంభ సమావేశానికి కొండాపూర్ తహశీల్దార్ ,ఛార్జ్ ఆఫీసర్ శ్రీ అశోక్ , మండల విద్యాధికారి శ్రీ దశరథ్ గారు, ఏ ఎస్ ఓ శ్రీమతి లావణ్య , ఫీల్డ్ ట్రైనర్లు శ్రీ రాజమల్లు, శ్రీ ప్రవీణ్ కుమార్, శ్రీ రాజు , కంప్యూటర్ ఆపరేటర్లు, సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీ అశోక్ మాట్లాడుతూ జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధికి కీలకమని, శిక్షణలో బోధించే ప్రతి అంశాన్ని సవివరంగా అర్ధం చేసుకోవాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే నివృత్తి చేసుకుని, క్షేత్రస్థాయిలో తప్పులు లేకుండా పనిచేయాలని అన్నారు.మండల విద్యాధికారి శ్రీ దశరథ్ మాట్లాడుతూ ప్రతి ఇంటిని కవర్ చేయడం చాలా ముఖ్యమని, ఎలాంటి ఇళ్లు మిస్ కాకుండా జాగ్రత్తగా జనాభా గణన చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయాలని కోరారు.మూడురోజుల పాటు జరిగే ఈ శిక్షణలో ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలు, డేటా సేకరణ పద్ధతులు, సాంకేతిక వినియోగం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించను న్నారు.జనగణన--2027ను విజయవంతంగా పూర్తి చేయడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ పోలవరం జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా చింతూరు డివిజన్ కొత్త కమిటీ ఎన్నిక జర్నలిస్టుల ఐక్యతకు నూతన బాటలు వేసిన మీడియా ప్రతినిధులు





**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఏప్రిల్ 27..**పోలవరం జిల్లా, చింతూరు డివిజన్ : కూనవరం మండలం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) పోలవరం జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా చింతూరు డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, వృత్తి అభివృద్ధి, పరస్పర సహకారం లక్ష్యంగా ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు సభ్యులు తెలిపారు.ఈ నూతన కమిటీలో అధ్యక్షుడిగా వి. సత్యనారాయణ (ఏబీఎన్ ఆంధ్రజ్యోతి), కార్యదర్శిగా రాంబాబు (సివిఆర్) ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షుడిగా ఎస్.కె. ఇంతాజ్ (99 టీవీ), ట్రెజరర్‌గా ఎం. వినయ్ ప్రసాద్ (10 టీవీ) బాధ్యతలు స్వీకరించారు.కమిటీ సభ్యులుగా ఎం. శ్రీనివాస్ (టీవీ 999 24×7), లిరామకృష్ణ (999 టీవీ) లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సమాచార రంగంలో నైతిక విలువల పరిరక్షణ, గ్రామీణ ప్రాంత మీడియా ప్రతినిధుల సంక్షేమం కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. చింతూరు డివిజన్ పరిధిలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.నూతన కమిటీ ఎన్నికపై పలువురు మీడియా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. మరియు చింతూరు డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ఏర్పాటును స్వాగతిస్తూ చింతూరు డివిజన్ కు చెందిన అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీ నాయకులు అభినందనలు తెలియజేశారు

# జుక్కల్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

- అసాధ్యం కానిదాన్ని సుసాధ్యం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే.
- 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ ఎగరవేసిన జెండా ఇప్పటికీ రెపరెపలాడుతుంది.
- జుక్కల్ మండలంలో కార్యాలయంలో బిఆర్ఎస్ సంబరాలు.



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 27**తెలంగాణ ఆత్మగౌరవం కోసం , అసాధ్యమని అనుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సుసాధ్యం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే. 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ ఎగురవేసిన గులాబీ జెండా తదనంతరం రాజకీయ పార్టీగా అభివృద్ధి సాధించిన తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి ఐ..రాష్ట్రాన్ని అనేక రంగాలలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిపి దేశానికే ఆదర్శవంత రాష్ట్రంగా సంక్షేమ పథకాలు తెచ్చి కొన్ని అనివార్య కారణాలవల్ల , కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీల వలన మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓటమికి గురి కావడం జరిగింది. కానీ రానున్న రోజులలో బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి ప్రతి ఒక్కరం కంకణ బద్ధులమై పనిచేస్తామని , సోమవారం రోజు జుక్కల్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేసిన అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. సర్పంచ్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సుంకరి వెంకటి, మండల అధ్యక్షులు బొల్లి గంగాధర్, ఉప సర్పంచ్ భాను ప్రసాద్ గౌడ్, యువ నాయకులు గజ్జు గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసరే రమేష్, రమేష్, సాయి కర్ణ జాదవ్, గజానంద్,మోగ్లాజీ, తదితరులు పాల్గొన్నారు..

## బిఆర్ఎస్ తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యం

● నాగర్ కుంట సర్పంచ్ పాలమాకుల మల్లయ్య



**షాబాద్ // ఏప్రిల్27( ప్రజావాణి)**బిఆర్ఎస్ తోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని నాగర్కుంట సర్పంచ్ పాలమాకుల మల్లయ్య అన్నారు .సోమవారం షాబాద్ మండల పరిధిలోని నాగర్ కుంట గ్రామంలో బిఆర్ఎస్ జెండా, పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం లో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు వేసవి సమయంలో ఎలాంటి తాగునీటి సమస్య రాకుండా మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలతో రాష్ట్రంలో శాశ్వత త్రాగునీటి సమస్య పరిష్కరించిన మహానేత కేసిఆర్ అని గుర్తు చేశారు .రైతులకు రైతు బంధు పథకం ద్వారా రైతులను రాజును చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వంకే సాధ్యమైంది అన్నారు. రైతులకు నిరంతరం వ్యవసాయానికి విద్యుత్ అందించారని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుగ్గరాములు, పార్టీ నాయకులు చేరిగూడెం వెంకటయ్య, పాలమాకుల మాసయ్య, వెంకటయ్య గౌడ్, నర్సింలు గౌడ్, లక్ష్మణ్, మహేందర్ గౌడ్, శ్రీకాంత్, వాడు సభ్యులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండంత ఆశతో గిరిజన దర్బార్ లో గిరిజనులు అర్జీలు

● దర్బార్ లో ప్రధాన సమస్యలు పోడు భూ సమస్య, ఉపాధి కొరకు, వివిధ రకాల లోన్లు కోరకు





**భద్రాచలం/మన ప్రజావాణి (ఏప్రిల్ 27):** ఆదివాసి గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్లో తమ సమస్యల గురించి, విన్నవించుకోవడానికి వచ్చే గిరిజనుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు కృషి చేయాలని సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం రోజు ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అధికారిక పనులపై వెళ్లి, అందుబాటులో లేనందున యూనిట్ అధికారుల సమక్షంలో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, సంబంధిత అధికారులకు పంపుతూ, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని యూనిట్ అధికారులకు ఆదేశించారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాల కొరకు, పట్టా భూములకు రైతుబంధు రుణాల కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక వేసులుబాటు కల్పించుట కొరకు, ట్రైకార్ రుణాలు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, వ్యవసాయ భూములకు కరెంటు బోరు మోటార్ ఇప్పించుట కొరకు, పోడు పట్టాలలో పేర్లు మార్పు కొరకు, నూతనంగా మత్స్య సొసైటీలు ఏర్పాటు కొరకు, సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, తమ పొలాలలో బోరు బావులు తవ్వించుటకు అనుమతి కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. అశ్వరావుపేట మండలం కన్నాయిగూడెంకు చెందిన వెంకటేశ్వర పంట భూమి సమస్య పరిష్కరించుట కొరకు, టేకులపల్లి మండలం కిష్టారం గ్రామానికి చెందిన పూజిత పై చదువులకు ఆర్థిక సహాయం అందించుట కొరకు, లక్ష్మీదేవిపల్లి మండలం మర్రిగూడెం గ్రామానికి చెందిన మత్తయ్య సోలార్ మోటార్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, చర్ల మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన సుజాత నూతనంగా ఇసుక సొసైటీ ఏర్పాటు కొరకు, గుండాల మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన నారాయణ ట్రాక్టర్ కొనుగోలుకు రుణము ఇప్పించుటకు, జూలూరుపాడు మండలం చిట్యాల తండా గ్రామానికి చెందిన పద్మ ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలో పేరు మార్పు కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ఆన్లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఎస్డిసి ఆనంద్ కుమార్, ఏవో సున్నం రాంబాబు, డిటి ఆర్ఓఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, డిటి ఎల్టిఆర్ నాగేశ్వరరావు, పివిటిజి అధికారి గన్యా నాయక్, మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, హౌసింగ్ ఏఈ హేమంత్, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు, ఇతర విభాగాల సిబ్బంది నరేందర్, హరిత, సౌజన్య, వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలి

- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 27):** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించేలా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖ పీడీ రవీంద్రనాథ్, కొత్తగూడెం ఆర్డీవోతో కలిసి కలెక్టర్ ప్రజల వినతులను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి, నిర్ణీత గడువులో పరిష్కారం అందించేలా చర్యలు పూర్తి చేయాలని, పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు.

ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు:

1. దుమ్ముగూడెం మండలం చిన్న కమలాపురం గ్రామానికి చెందిన పూనెం ముత్తయ్య తన తండ్రి పేరుమీద ఉన్న పట్టాదారు భూమి లో 5.48 సెంట్లు తన పేరుమీదకు మార్పిడి చేయాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. చలాన్ కట్టినప్పటికీ పట్టా మంజూరు



కాలేదని, చేసిన దరఖాస్తు పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల కోసం సంబంధిత సి సెక్షన్ సూపరింటెండెంట్‌కు ఎండార్స్ చేశారు.

2. పాల్వంచ 44వ డివిజన్ గాంధీనగర్‌కు చెందిన వీరమల్ల దుర్గారాణి ఇంటి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, తాను డిగ్రీ (బి.ఏ), ఐటీఐ పూర్తి చేసిన నేపథ్యంలో ఉపాధి కల్పించాలని కోరుతూ, చేసిన దరఖాస్తును కలెక్టర్ పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఉపాధి కల్పనాధికారికి ఎండార్స్ చేశారు.

3. పాల్వంచ మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన కృష్ణ తన ఆధీనంలో ఉన్న 8 ఎకరాల భూమిలో 2016లో 6 ఎకరాలు, ఇటీవల మిగిలిన 2 ఎకరాలు ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారని, జీవనాధారం కోల్పోయానని వాపోయారు. తనకు భూమి తిరిగి ఇవ్వాలని కోరుతూ, చేసిన దరఖాస్తును కలెక్టర్ పరిశీలించి పాల్వంచ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కు ఎండార్స్ చేశారు.

4. భద్రాచలం పట్టణానికి చెందిన నొల్లి గోవిందమ్మ (భర్త: నొల్లి ప్రసాద్) గత 25 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నామని, ఇప్పటివరకు సొంత ఇల్లు లభించలేదని తెలిపారు. తన భర్త 89శాతం అంగవైకల్యంతో బాధపడుతున్న నేపథ్యంలో గృహం మంజూరు చేయాలని కోరుతూ, చేసిన దరఖాస్తును కలెక్టర్





పరిశీలించి హౌసింగ్ పీడీకి ఎండార్స్ చేశారు.

5. కొత్తగూడెం విద్యానగర్ కాలనీ 5వ వార్డుకు చెందిన లంక. లీలా వితంతు పెన్షన్ కోసం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ, వెరిఫికేషన్ పూర్తయ్యినా ఇప్పటివరకు పెన్షన్ మంజూరు కాలేదని తెలిపారు. కుటుంబ పోషణ భారంగా మారిందని పేర్కొంటూ త్వరగా వితంతు పెన్షన్ మంజూరు చేయాలని, కోరిన దరఖాస్తును కలెక్టర్ తగు చర్యల నిమిత్తం డిఆర్డిఓకు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

- వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 57 అర్జీల స్వీకరణ.
- సంబంధిత అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ భాస్కరరావు.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 57 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత



అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. అందులో రెవిన్యూ శాఖ 39, జిల్లా పంచాయతీ 5, చేనేత, జౌళి 4, మున్సిపాలిటీ 2



, శిశు సంక్షేమ 2, జిల్లా వ్యవసాయ 2, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, హౌసింగ్, సర్వే ల్యాండ్ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# స్వీయ గణనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్.

**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 27):** జిల్లాలో జనగణన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు స్వీయ గణన (సెల్ఫ్ యానిమేషన్) ప్రక్రియ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆదివారం నుంచి డిజిటల్ జనగణన నమోదు కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో, సోమవారం రోజున కలెక్టర్ అంకిత్ తన నివాసంలో స్వయంగా స్వీయ గణన విధానంలో తన కుటుంబ వివరాలను ఆన్లైన్ ద్వారా నమోదు చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా స్వయంగా వివరాలను నమోదు చేసుకోవడం వల్ల ప్రజల సమయం ఆదా కావడంతో పాటు ఖచ్చితమైన సమాచారం నమోదు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకుని ముందుగానే తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. మే 11వ తేదీ నుండి ఎన్యుమరేటర్లు



ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని, ఆ సమయంలో ఇప్పటికే స్వీయ గణన పూర్తి చేసిన వారు నమోదు సమయంలో పొందిన యూనిక్ ఐడీ నంబర్‌ను తెలియజేయాలని అన్నారు.

స్వీయ గణన చేసిన ప్రతి ఒక్కరు తమకు వచ్చిన ఐడీ నంబర్‌ను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని, తద్వారా ధృవీకరణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండవచ్చని తెలిపారు.



జనగణన ప్రక్రియ దేశ అభివృద్ధికి అత్యంత కీలకమైందని పేర్కొంటూ, జిల్లా ప్రజలు బాధ్యతతో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అంకిత్ కోరారు. జనాభా లెక్కల స్వీయ గణనలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని, ప్రభుత్వానికి సరైన సమాచారాన్ని అందించడంలో సహకరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు.

# దత్తత పై క్షేత్రస్థాయిలో అవగాహన కలిగి ఉండాలి...

- అక్రమ మార్గంలో దత్తత జరగకుండా చూడాలి.
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27:** యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజు జిల్లా



బాలల పరిరక్షణ విభాగం యూనిట్ ద్వార 99 రోజుల యాక్షన్ ప్లాన్, ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా దత్తత సహాయ వాణీ, చైల్డ్ వీక్ కి సంబంధించిన స్టాండిస్ ఏర్పాటును జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సందర్శించి దత్తత పై క్షేత్ర స్థాయిలో పూర్తి అవగాహన తీసుకురావాలని తెలిజేశారు అక్రమ దత్తత జరగకుండా చూసుకోవాలని సిబ్బందినీ అదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు, డీఆర్డీఓ నాగిరెడ్డి, డీఎంహెచ్ఓ మనోహర్, సి డబ్ల్యూ సి చైర్మన్ జయ శ్రీ, బీ ఆర్ బీ కో ఆర్డినేటర్ అనంత లక్ష్మీ, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది. మహిళా సాధికారత టీం డీసీపీయూ, చైల్డ్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్లెపల్లి--తోగర్పల్లిలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా

- మండల అధ్యక్షుడు విట్టల్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, నాయకుల ఐక్యత ప్రదర్శన.





**కొండాపూర్ ఏప్రిల్ 27 (ప్రజా వాణి):** మండలంలోని మల్లెపల్లి మరియు తోగర్ పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు విట్టల్ ఆధ్వర్యంలో నిర్వహించగా, గ్రామాల్లో ఉత్సాహభరిత వాతావరణంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేపట్టారుమల్లెపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు విట్టల్, తోగర్ పల్లి గ్రామంలో గ్రామ అధ్యక్షుడు ఎర్రోళ్ల రవి పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని పార్టీ పట్ల తమ ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచ్ రుక్కుద్దీన్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బుచ్చయ్య, మాజీ సొసైటీ డైరెక్టర్ మాణిక్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ బుచ్చయ్య, మాజీ ఎంపీటీసీ రాజు, అరుణ్ కుమార్, ప్రేమానందం, అశోక్, గంగయ్య, మమ్మద్ అమీర్, వెంకట్ రెడ్డి, బాలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ స్థాపన లక్ష్యాలు, సాధించిన విజయాలను గుర్తుచేసుకుంటూ, భవిష్యత్తులో కూడా ప్రజలకు సేవ చేయాలని సంకల్పించారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి, ఆధ్వర్యంలో

- మల్లారెడ్డిగూడెం లో వార్డు సభ్యులతో సహా పదిమంది
- బి ఆర్ఎస్ పార్టీ లో చేరిక



**షాబాద్: ఏప్రిల్ 27( ప్రజావాణి) :** మల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన వార్డు సభ్యులు మల్లేష్ తో పాటు పదిమంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బారాసలో చేరారు. మాజీ జెడ్పిటిసి అవినాష్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ప్రభుత్వం మాటకారి ప్రభుత్వమని చేతగాని ప్రభుత్వమని అవినాష్ రెడ్డి విమర్శించారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి పేదలతో ఆటలాడుకుంటుందని కోపగించారు. పేరుకు మాత్రమే అంటున్నారు. ఊరికి ఐదు ఆరు ఇల్లు ఇచ్చి ప్రతి ఇంటిని ఒక రోజు ప్రారంభిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వము తమకు ఏమాత్రం న్యాయం చేయడం లేదు అందుకే బారాసలోకి చేరుతున్నట్లు వారి తెలిపారు మల్లారెడ్డి గూడస నాయకులు గణేష్ ఆధ్వర్యంలో పనిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ గౌడ రవీందర్ గౌడ్ సంజీవ కుమార్ గణేష్ వెంకటయ్య ఆంజనేయులు శ్రీకాంత్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాములకు ఘనంగా ప్రత్యేక పూజలు



**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 27** అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం గోసల కురుపల్లిలో వెలసిన శ్రీ సీతారాముల వారికి సోమవారం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోహిని ఏకాదశి సందర్భంగా ఈ కార్యక్రమాలు విశేషంగా జరిగాయి. ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వాములకు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని అద్భుతంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమాలలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో సేవలందించారు. అలాగే శ్రీ అభీష్టత మృత్యుంజయేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ కందల లక్ష్మణరావు వర్ధంతిని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగింది. గ్రామ ప్రజలు స్వామివారి ఆశీస్సులు పొందుతూ పూజల్లో పాల్గొన్నారు.

# ప్రజావాణికి తరలివచ్చిన ప్రజలు

- ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి..... జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 27సంగారెడ్డి** ప్రజల సమస్యల పరిష్కారానికే "ప్రజా వాణి" కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కు ఆర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా అర్జీదారుల నుండి ఫిర్యాదుల ను స్వీకరించి, ఒక్కొక్కరి



సమస్యను నేరుగా తెలుసుకున్నారు. తక్షణం పరిష్కరించగలిగిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. మిగిలిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, వాటిని పరిశీలించి త్వరితగతిన పరిష్క రించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. విద్యార్థుల భద్రత, రక్షణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొంటూ, మండల స్పెషల్ ఆఫీసర్లు, సంబంధిత జిల్లా అధికారులు పాఠశాలలు ప్రారంభమైన తర్వాత జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలను ప్రతివారం కనీసం రెండు సార్లు సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని, వసతి సౌకర్యాలపై ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రధానంగా రెవిన్యూ భూ సమస్యలు, హౌసింగ్, పంచాయతీ రాజ్, డి.డబ్ల్యూ.ఓ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, డిఆర్డిఏ, ఎక్సైజ్, ఉపాధి కల్పన, ఇరిగేషన్, విద్య, ఫిషరీస్, విద్యుత్ తదితర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అర్జీదారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా

- వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మాజీ మంత్రి హరీష్ రావు ను కలిసిన షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి
- పార్టీ ఫండ్ కొరకు 10 లక్షల రూపాయల చెక్కును పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి అందచేశారు.



**షాబాద్ // ఏప్రిల్ 27 (ప్రజావాణి)** బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి పార్టీ ఫండ్ కొరకు 10 లక్షల రూపాయల చెక్కును పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారికి అందచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, మండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మరియు బీఆర్ఎస్ నాయకులు పట్లోల్ల కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.

# కన్నుల పండుగల పార్వతి పరమేశ్వరుల కళ్యాణోత్సవం



**మన ప్రజావాణి చౌడేపల్లి ఏప్రిల్ 27** స్థానిక మృత్యుంజయశ్వర స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా సోమవారం ఆలయంలో జరిగిన పార్వతి పరమేశ్వరుల కళ్యాణోత్సవం కన్నుల పండుగలా జరిగింది ఉదయాన్నే ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజలు హోమాధి కార్యక్రమాలు నిర్వహించారు రాత్రి పరమేశ్వరుల కళ్యాణోత్సవం జరిగింది ఈ ఉత్సవానికి జంగం శంకరప్ప అల్లుడు శివశంకర్ కుటుంబ సభ్యులు ఉభయదారుల వ్యవహరించారు కళ్యాణోత్సవం తర్వాత మజారా రెడ్ల ఆధ్వర్యంలో పరమశివుడు ఏనుగు వాహనంపై పూరేగాడు బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు

# శ్రీశైలం దేవస్థానానికి విచ్చేసిన మల్లన్న సేవలో తెలంగాణ మంత్రి పొన్నం దంపతులు



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 27 (ప్రజావాణి)** తెలంగాణ రవాణా శాఖ మంత్రి వర్గం ప్రభాకర్ దంపతులు శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకుని ఆలయ రాజగోపాల వద్ద అధికారులు అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు మంత్రి దంపతులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకం అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు అనంతరం ఆలయ మండపంలో శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం శ్రీనివాసరావు చేతుల మీదుగా వేద పండితులు వారికి ఆశీర్వచనం చేయగా స్వామివారి చిత్రపటం ప్రసాదలను అందించారు

# దళారుల చేతిలో మోసపోవద్దు ఎమ్మెల్యే జారె

- ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించండి -- ఎమ్మెల్యే జారె





**దమ్మపేట, ప్రజావాణి న్యూస్, ఏప్రిల్ 27:** దమ్మపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను సోమవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతు సంక్షేమమే ప్రభుత్వానికి ప్రాధాన్యం అన్నారు ప్రతి రైతు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం తగిన మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని తెలిపారు.సన్న రకం వరి ధాన్యానికి క్వింటాల్కు 500 బోనస్ అందజేస్తుందని తెలిపారు.రైతులు ఎలాంటి ఆందోళన లేకుండా తమ పంటను సమీప కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా రైతులకు తగిన సదుపాయాలు కల్పించబడతాయని ధాన్యం తూకం చెల్లింపులు పారదర్శకంగా జరుగుతాయని పేర్కొన్నారు.దళారుల చేతిలో మోసపోవద్దని సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవిరాంబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టి బాబు,మార్కెట్ కమిటీ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా 110 మీటర్ల హర్డిల్స్లో మెరిసిన పాల్వంచ విద్యార్థి దత్తు

- ఖేలో ఇండియా గిరిజన క్రీడల్లో తెలంగాణ క్రీడాకారుడు




**పాల్వంచ/మన ప్రజావాణి (ఏప్రిల్ 27):** ఇటీవల ఏప్రిల్ మొదటివారంలో చత్తీస్గఢ్ రాష్ట్రంలో జరిగిన ఖేలో ఇండియా గిరిజన క్రీడల్లో తెలంగాణ క్రీడాకారుడు, పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల విద్యార్థి సపావత్ దత్తు సత్తా చాటారు. ఇతను పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ మొదటి సంవత్సరం చదువుతు న్నాడు. 110 మీటర్ల హర్డిల్స్లో ఈనాడు సీఎస్ఆర్ కార్యక్రమం 'లక్ష్య' అథ్లెట్ సపావత్ దత్తు రజతంతో మెరిశాడు. దత్తు 16.00 సెకన్ల టైమింగ్తో రెండో స్థానంలో నిలిచాడు. ప్రస్తుతం ఇతను పాల్వంచలోనూ, హైదరాబాద్ లోనూ కోచ్ ల సమక్షంలో అథ్లెటిక్స్ లో ప్రత్యేక శిక్షణను తీసుకుంటూ, ప్రస్తుతం బిఏ మొదటి సంవత్సరం సెకండ్ సెమిస్టరు ఎగ్జామినేషన్స్ వ్రాస్తున్నాడు. సోమవారం రోజు కళాశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె.మాధవి, కళాశాల హిందీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.అరుణకుమారి, ఫిజికల్ డైరెక్టర్ పొట్లపువ్వు శ్రీనివాసరావు, కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, డిగ్రి విద్యార్థి సపావత్ దత్తుకు అభినందనలు తెలియచేశారు.

# లక్ష్మీపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

- పేదల సొంత ఇంటి కల సాకారం- కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం





**బెజ్జంకి, ఏప్రిల్ 27(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కింద నిర్మించిన కొత్త ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రేండ్ల ఆమని,అనిల్ నూతన గృహప్రవేశంలో గ్రామ సర్పంచ్ ముక్కిస కవిత, రత్నాకర్ రెడ్డి తో కలిసి బెజ్జంకి మాజీ ఎంపీపీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే,ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆశీస్సులతో గ్రామానికి వచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి పేదవాడి సొంత ఇంటి కల నెరవేరుతోందని తెలిపారు. లక్ష్మీపూర్ గ్రామంలో ఇప్పటికే 22 ఇళ్లు మంజూరు కాగా, వాటిలో కొన్ని పూర్తి చేసి గృహప్రవేశాలు నిర్వహించగా, మరికొన్ని త్వరలో పూర్తికానున్నాయని,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గ్రామంలో దాదాపు 100 శాతం పూర్తికి చేరుకుంటోందని, ప్రతి అర్హులైన పేద కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే గ్రామానికి మరో 5 ఇళ్లు మంజూరు కావడం సంతోషకరమని తెలిపారు. పార్టీ భేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు అందజేస్తామని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు రెడ్డి రామకృష్ణ రెడ్డి, దాచారం గ్రామ సర్పంచ్ బైరా మానస, రాజేందర్, ఒంటెల సంపత్ రెడ్డి, చిలువేరు రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

- ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు:
- జిల్లా కలెక్టర్ అంకిత్







**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 27):** జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు, సరఫరా పరిస్థితులపై జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం రోజు సంబంధిత శాఖల అధికారులు, రీజినల్ మేనేజర్లు, ఏరియా మేనేజర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంధన సరఫరా వ్యవస్థలో ప్రస్తుత పరిస్థితిని సమీక్షించి, క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా విషయంలో ఎటువంటి సమస్యలు లేవని స్పష్టం చేశారు. అయితే కొన్ని ప్రాంతాల్లో రిటైల్ స్థాయిలో అపోహల కారణంగా అనవసర గందరగోళం ఏర్పడుతున్నట్లు గుర్తించామని తెలిపారు. ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, ముందస్తు కొనుగోళ్లు చేయ కుండా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో వరి కోత యంత్రాలు, రవాణా లారీలు, వ్యవసాయ యంత్రాలకు ఇంధన సరఫరాలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పెట్రోల్ బంక్పై క్షేత్రస్థాయి పర్యవేక్షణ పెంచాలని, తాసిల్దారులు బంకుల రికార్డులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఇండెంట్ బుకింగ్ విధానాన్ని ముందుగానే సమర్థవంతంగా అమలు చేయాలని, అవసరమైన చోట ముందస్తు బుకింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని తెలిపారు. అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి అధిక మొత్తంలో డీజిల్ కొనుగోలు జరిగే అవకాశం ఉన్నందున, అటువంటి కార్యకలాపాలు పునరావృతం కాకుండా పటిష్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ వంటి వేదికల ద్వారా జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందని తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఇటువంటి ప్రచారాల వల్ల ప్రజల్లో భయాందోళనలు ఏర్పడి అనవసరంగా ముందస్తు కొనుగోళ్లు జరుగుతున్నాయని, జిల్లాలో ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు. రిటైల్ అవుట్లెట్ల వద్ద నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, పౌరసరఫరాల శాఖతో పాటు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వ్యవసాయ, పారిశ్రామిక అవసరాల పేరుతో అధిక మొత్తంలో డీజిల్ నిల్వచేసి బ్లాక్ మార్కెటింగ్ లేదా అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల స్టాక్ వివరాలను వెంటనే సమగ్ర నివేదిక రూపంలో సమర్పించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్ ను ఆదేశించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ సరిహద్దు ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా జరిగే పెట్రోల్, డీజిల్ కొనుగోళ్లు మరియు రవాణాను అరికట్టవచ్చని తెలిపారు. రిటైల్ అవుట్లెట్లపై పౌరసరఫరాల శాఖతో కలిసి నిరంతర పర్యవేక్షణ అవసరమని అన్నారు. బ్లాక్ మార్కెట్ లేదా అక్రమ రవాణాలో పాల్గొనేవారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మేడిపల్లి ఏప్రిల్ 27( మన ప్రజావాణి)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పీర్జాదిగూడ,మేడిపల్లి డివిజన్ల నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరయ్యారు. తెలంగాణ తల్లి,అమరవీరుల స్థూపాల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన అనంతరం జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన అపారమైన త్యాగాలు, పోరాట స్ఫూర్తి,బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు,ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు,అభివృద్ధి దిశగా పార్టీ తీసుకున్న నిర్ణయాలను విశదీకరించారు.కార్యకర్తలే పార్టీకి బలమని,ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉండి పార్టీ ఆలోచనలను,ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా బీఆర్ఎస్ పార్టీ ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షుడు ప్రభు, మైనారిటీ అధ్యక్షుడు జిలాని పాషా,సీనియర్ నాయకులు జావీద్ ఖాన్,ఆకుల మధుకర్,కందుకూరి ఆంజనేయులు,బాలరాజు, కోనేటి వెంకట్,యాసారం శ్రీనివాస్,మునికుంట్ల కిరణ్ గౌడ్,పింగళి జోగిరెడ్డి,గడీల జగన్ రెడ్డి,శ్యామల శ్రీనివాస్,ప్రవీణ్ రెడ్డి,బుల్లెట్ శంకర్,కిరణ్ నాయక్, సామ్రాట్ సతీష్,వెంకట్, శంకర్ గౌడ్,చిత్ర సంతోష్,సోమేష్,రామకృష్ణ, నర్సిరెడ్డి,మేడబోయిన విజయ్ కుమార్,తిరుపతి రెడ్డి,అక్కల శ్రీనివాస్,మల్లం వెంకటేష్ గౌడ్,శ్రీకాంత్, సత్యం,శ్యామల నర్సింహా, శంకరయ్య,ఉపేందర్, పాశం నరేందర్ రెడ్డి,కళ్యాణి, సావిత్రి,సరస్వతి,ఇందిర, వాణి,వెంకన్న,పన్నబాయ్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు

# హిమాలయ శిఖరాగ్రాన పాత ముగ్ధుంపురం కిరణం!

- నేపాల్లోని మేరా శిఖరాన్ని అధిరోహించిన యువ శాస్త్రవేత్త సతీష్



ఆఫ్రికాలోని ఎత్తైన కిలిమంజారో పర్వతాన్ని (5,895 మీటర్లు)

**చెన్నారావుపేట ఏప్రిల్ 27 (ప్రజావాణి)** సాధించాలనే సంకల్పం ఉండాలే కానీ ఆకాశమే హద్దు అని నిరూపించాడు పాత ముగ్ధుంపురం గ్రామానికి చెందిన యువ భూగర్భ శాస్త్రవేత్త ఇల్ల సతీష్. ఆటవిడుపుగా ప్రారంభించిన రాక్ క్లైంబింగ్ అలవాటును ఆశయంగా మార్చుకుని, ప్రపంచ శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతో అడుగులు వేస్తూ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. తాజాగా నేపాల్లోని హిమాలయ పర్వత శ్రేణుల్లో గల మేరా శిఖరాన్ని (6,476 మీటర్లు) అధిరోహించి గ్రామానికి, జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.పాత ముగ్ధుంపురం గ్రామానికి చెందిన ఇల్ల కోమల-సమ్మయ్య దంపతుల మూడో సంతానమైన సతీష్, గత 17 ఏళ్లుగా ఆఫ్రికా ఖండంలోని ఐవరీ కోస్ట్లో భూగర్భ శాస్త్రవేత్తగా పనిచేస్తున్నారు. వృత్తిరీత్యా బిజీగా ఉన్నప్పటికీ, సాహస క్రీడల పట్ల ఉన్న మక్కువతో గతంలో అధిరోహించారు. అదేవిధంగా ఎవరెస్ట్ బేస్ క్యాంప్ చేరుకోవడంతో పాటు, పలు దేశాల్లో అత్యంత సాహసోపేతమైన బంగీ జంప్, ప్యారాచ్యూట్ జంప్లు చేసి వార్తల్లో నిలిచారు. కొత్త చరిత్ర సృష్టించిన సతీష్ ప్రస్తుత లక్ష్యంలో భాగంగా ఈనెల 19న మేరా శిఖరం అధిరోహణకు ట్రెక్కింగ్ను ప్రారంభించారు. ప్రతికూల వాతావరణాన్ని తట్టుకుంటూ సాగిన ఈ ప్రయాణంలో ఏప్రిల్ 26 (ఆదివారం) ఉదయం 8 గంటలకు శిఖర అగ్రభాగానికి చేరుకుని తన విజయ కేతనాన్ని ఎగురవేశారు. ప్రస్తుతం ఆయన తిరుగు ప్రయాణం మొదలుపెట్టారని, మరో మూడు రోజుల్లో కింది భాగానికి చేరుకుంటారని సమాచారం.సతీష్ సాధించిన ఈ అద్భుత విజయంతో పాత ముగ్ధుంపురం గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చి, అంతర్జాతీయ స్థాయిలో శాస్త్రవేత్తగా ఎదుగుతూనే, సాహసయాత్రల్లో పతకాలు సాధిస్తున్న సతీష్ యువతకు స్ఫూర్తిదాయకమని గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, స్నేహితులు కొనియాడారు. క్షేమంగా తిరిగి రావాలని గ్రామస్థులంతా ఆకాంక్షిస్తున్నారు.

# వ్యవసాయానికి సహకరిస్తాం

- దేవస్థానానికి రైతులు సహకరించాలి.
- భద్రాద్రి దేవస్థానం ఈవో దామోదర్ రావు





**భద్రాచలం/మన ప్రజావాణి (ఏప్రిల్ 27):** భద్రాచలం రామాలయం, పురుషోత్తపట్నం గ్రామ రైతుల మధ్యలో దశాబ్దాల కాలంగా జరుగుతున్న పరిణామాలు వీటన్నింటినీ పరిగణలోకి తీసుకొని, పురుషోత్తపట్నం రైతులను పిలిపించుకొని, రైతులతో రెండు, మూడుసార్లు చర్చలు జరిపి, వారి యొక్క సమస్యలను తెలుసుకొని, పంటలు పండించుకునేందుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ వంతు సహాయసహకారాలు చేస్తామని భద్రాచలం శ్రీ సీతారాముల దేవస్థానం ఆలయ ఈవో దామోదర్ రావు తెలిపారు. అదేవిధంగా రైతులందరూ కూడా దేవస్థానానికి రావలసినటువంటి ఆక్యుపేషన్ చార్జెస్ ను కట్టాలని సూచించారు. అందుకు రైతులు సానుకూలంగా స్పందించి, అప్పటికప్పుడు కొందరు రైతులు వెంటనే చెల్లించడం జరిగింది. రైతుల యొక్క ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారికి సమస్య లేకుండా, దేవస్థానానికి ఆక్యుపేషన్ చార్జెస్ ను కట్టించగలిగిన ప్రస్తుత ఈవో దామోదర్ రావును పురుషోత్తపట్నం గ్రామస్తులు పుష్పగుచ్ఛం ఇచ్చి, సాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పురుషోత్తపట్నం రైతులు మాట్లాడుతూ గతంలో ఉన్న ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లందరూ ఏనాడు రైతులను పిలిపించి, వారి యొక్క సమస్యలు వినే ప్రయత్నం చేయలేదని, ప్రస్తుత ఈవో దామోదర్ రావు మాత్రం రైతుల యొక్క సమస్యలను, దేవస్థానంనకు ఇబ్బంది లేకుండా చేసినందుకు ఆయనకు పురుషోత్తపట్నం రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజావాణి
తెలుగు డైలీ
మంగళవారం, ఏప్రిల్ 28, 2026


# ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించడానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్.




**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఏప్రిల్ 27:**ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంతో జిల్లా పోలీస్ కార్యాలయం లో నిర్వహించిన"ప్రజావాణి" కార్యక్రమంలో భాగంగా,జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ స్వయంగా ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ,సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ల(ఎస్.హెచ్.ఓలు)తో అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడి,ఆయా కేసుల ప్రస్తుత స్థితిగతులపై వివరాలు తెలుసుకున్నారు.వివిధ అంశాలపై వచ్చిన ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించిన అనంతరం,బాధితులకు తగిన సహాయం అందిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. ప్రతి ఫిర్యాదుపై న్యాయపరంగా,పారదర్శకంగా విచారణ జరిపి,బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఫీల్డ్ స్థాయి అధికారులను ఆమె ఆదేశించారు.చట్ట పరిధిలోకి వచ్చే సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాల్సిన అవసరాన్ని ఆమె స్పష్టం చేశారు.విచారణ ప్రక్రియలో ఎటువంటి లోపం ఉండకూడదని కూడా సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజల ఫిర్యాదులను స్వీకరించడానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా ఎస్పీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని పేర్కొన్నారు.బాధితుల పక్షాన నిలబడటమే పోలీస్ శాఖకు ప్రాధాన్యత అని ఆమె తెలిపారు.అదనంగా,ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి వినతిని కంప్యూటరైజ్ చేసి,వాటి పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు.

# గో సంరక్షణ చట్టం తేవాలి



**రాయికల్;ఏప్రిల్ 27(ప్రజావాణి) :**గో సంరక్షణ చట్టాన్ని అమలు చేయాలని,గో వధకు కారణమవుతున్న వారిని కఠినంగా శిక్షించాలని రాయికల్ గో సమ్మాన్ అభియాన్ సమితి సభ్యుల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా నిలిచిన 'దేశీయ గోవుల జాతి' సంప్రదాయాల నిరంతర ప్రవాహం,మన గొప్ప సాంస్కృతిక వారసత్వ పోషణ ఎల్లప్పుడూ గోవుల సామీప్యంలోనే వర్ధిల్లిందని అన్నారు.తెలంగాణ గొప్ప జానపద సంస్కృతి,దాని చారిత్రక పండుగలు, వ్యవసాయ ఆధారిత జీవనవిధానం గోమాత లేకుండా అసాధ్యమని,అలాంటి గోమాతలను అన్యాయంగా కళేబరాలకు తరలిస్తూ గో పశుసంపదన తరుగుదలకు అనేక రకాలుగా కొందరు పనిచేస్తున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే గో సంరక్షణ చట్టాన్ని తేవాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తురగ రాజరెడ్డి,సామల్ల సతీష్, ఎనగందుల రమేష్,కాయితి గంగాధర్, శంకర్ జీ, శైలంధర్ తదితరులు పాల్గొన్నారు.

# వాణి హాస్పిటల్‌లో నార్మల్ డెలివరీ తో తల్లి బిడ్డలు క్షేమం

- 5 కిలోల 100 గ్రా బాబుకు జన్మనిచ్చిన మహిళ.
- వాణి హాస్పిటల్ యాజమాన్యం పై ప్రశంసలు



**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని వాణి హాస్పిటల్‌లో అరుదైన ఘటన చోటుచేసుకుంది. సోమవారం డాక్టర్ శ్రీవాణి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించిన నార్మల్ డెలివరీలో సిరిసిల్లకు చెందిన దివ్యభారతి (భర్త శ్రీకాంత్) అనే మహిళ 5 కిలోల 100 గ్రాముల బరువున్న ఆరోగ్యవంతమైన మగబిడ్డకు జన్మనిచ్చింది.భారీ బరువుతో జన్మించిన శిశువు, తల్లి ఇద్దరూ క్షేమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీవాణి, వైద్య సిబ్బందికి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.అనంతరం మానెరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చింతోజు భాస్కర్ మాట్లాడుతూ నార్మల్ డెలివరీ ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు తక్కువగా ఉంటాయని తెలిపారు. అందువల్ల సాధ్యమైనంత వరకు వైద్యులు నార్మల్ డెలివరీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ విజయవంతమైన ప్రసవంతో వాణి హాస్పిటల్ వైద్య బృందంపై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# షాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

- పాల్గొన్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి
- రజక సంఘం అధ్యక్షులు గడ్డం చంద్రయ్య





**షాబాద్, //ఏప్రిల్ 27( ప్రజావాణి):**షాబాద్ మండలంలో పేదల సొంతింటి కలను నిజం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారు చాకలి చంద్రయ్య ఇళ్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే పలుచోట్ల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తున్నామని, మిగిలిన వారందరికీ కూడా దశలవారీగా ఇళ్లు కల్పిస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల జీవన స్థాయిలో మార్పు తీసుకురావడమే కాకుండా, వారికి భద్రమైన నివాసాన్ని కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు.కార్యక్రమంలో గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, షాబాద్ సర్పంచ్ గుండాల అశోక్, ఉప సర్పంచ్ దండు రాహుల్,వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# షాబాద్ మండలంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ వేడుకలు



**షాబాద్, //ఏప్రిల్ 27( ప్రజావాణి ):** షాబాద్ మండలంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ...బి ఆర్ ఎస్ పార్టీ ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, రాబోయే రోజుల్లో మరింత బలంగా ముందుకు సాగుతుందని తెలిపారు. కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై ఉత్సాహంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు, నాయకులు పార్టీ లక్ష్యాలు, సిద్ధాంతాలపై మాట్లాడారు.ఈ వేడుకల్లో సర్దార్ నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నక్క శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీటీసీ జడల రాజేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, ముక్రం ఖాన్, బాల్ రాజ్,యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా కట్ట మైసమ్మ బోనాలు

- ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య,
- ఎలుగంటి రంగారెడ్డి జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి
- మైసమ్మ గుడి నిర్మనా దాత మహేందర్ గౌడ్




**షాబాద్, ఏప్రిల్ 27( ప్రజావాణి)**షాబాద్ మండల పరిధిలోని మాచన్ పల్లి గ్రామంలో కట్ట మైసమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. మహిళలు సంప్రదాయ వేషధారణలో బోనాలు మోసుకుంటూ ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. డప్పుల మోగింపు, పోతరాజుల నృత్యాలతో ఉత్సవం ఉత్సాహంగా సాగింది. అనంతరం వారు భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రాంతీయ సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించగా, ఎలాంటి అంతరాయం లేకుండా వేడుకలు సాఫీగా కొనసాగాయి.స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



**మన ప్రజావాణి/ఎల్లారెడ్డిపేట :**మండలం లోని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు పార్టీ జెండా ఎగురవేశారు.అనంతరం పలువురు మాట్లాడుతూ ఉద్యమ రోజులను పార్టీ ఆవిర్భావ కారణాలను గుర్తు చేసుకున్నారు 25 వసంతాలు పూర్తిచేసుకుని 26వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతుల గోస... ధర్నా!

- కళ్ళల్లో కుప్పలు.. రోడ్లపై రైతులు
- 20 రోజులుగా ఎదురు చూపులు.. అందని గోనె సంచులు
- చెన్నారావుపేటలో నడిరోడ్డుపై బైఠాయింపు
- పైరవీలకే ప్రాధాన్యం అంటూ అన్నదాతలు ఆగ్రహం
- ఎమ్మెల్యే సొంత మండలంలోనే అరిగోసలా?
- రైతులకు బీఆర్ఎస్, ఎంపీసీఐయు మద్దతు.. నిలిచిన ట్రాఫిక్... రంగంలోకి పోలీసులు






**చెన్నారావుపేట ఏప్రిల్ 27 (ప్రజావాణి) :**మండల కేంద్రంలోని మొక్కజొన్న రైతులు సోమవారం ఉగ్రరూపం దాల్చారు. కొనుగోలు కేంద్రాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు, అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా నర్సంపేట – నెక్కొండ ప్రధాన రహదారిపై భారీ ధర్నా చేపట్టారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా రైతులు నడిరోడ్డుపై బైఠాయించడంతో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. ఈ ఆందోళనకు బీఆర్ఎస్ నాయకులు, మండల అధ్యక్షులు బాల్నే వెంకన్న ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ మరియు ఎంపీసీఐయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నం వెంకన్న మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొన్నారు.

సమస్యల వలయంలో కొనుగోలు కేంద్రాలు

ఏప్రిల్ 11న స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినప్పటికీ, అప్పటి నుండి రైతులకు కష్టాలు తప్పడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.బస్తాలు లేవని అధికారులు చేతులెత్తేస్తున్నారని, సొంత డబ్బులతో కొనుగోలు చేయాలని, బస్తాకు 15 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని పిఏసిఎస్ సీఈఓ చిట్టే రవి చెబుతున్నారని రైతులు మండిపడ్డారు.కేంద్రాల్లో రైతులకు కనీసం తాగునీరు, నీడ కోసం టెంట్లు కూడా ఏర్పాటు చేయలేదని, మండుటెండలో చెట్ల కింద పడిగాపులు కాయాల్సి వస్తోందని కన్నీరు పెట్టారు.ఆరిన మక్కలను కూడా మళ్లీ ఆరబోయాలని, జల్లెడ పట్టాలని సీఈఓ పిఏసిఎస్ సిబ్బంది వేధిస్తున్నారని రైతులు ఆరోపించారు.?ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాన్నె వెంకన్న, ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ మాట్లాడుతూ.. నెరవేర్చలేని హామీలు ఇచ్చి రైతులను మోసం చేయడం ఎందుకు?



అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఏసీ రూమ్‌లో కూర్చుంటే, ఆయన సొంత మండలంలోనే రైతులు ఎండలో అలమటిస్తున్నారని ధ్వజమెత్తారు. ఎంపీసీఐయు నేత కన్నం వెంకన్న మాట్లాడుతూ.. మండలంలో తక్షణమే మరో రెండు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, వర్షాల వల్ల పంట తడిస్తే ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

రంగంలోకి పోలీసులు.. అధికారుల హామీ

ధర్నా కారణంగా ట్రాఫిక్ స్తంభించడంతో ఎస్ఐ రాజేష్ రెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసి, ఉన్నతాధికారి (ఐవీ) డి ఎం రంజిత్‌తో ఫోన్‌లో మాట్లాడించారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని, ఉన్నతాధికారులతో చర్చిస్తామని డీఎం హామీ ఇవ్వడంతో రైతులు శాంతించి ధర్నా విరమించారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. సమస్య పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో ఆందోళన ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎంపీ సిఐయు నేతలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# "రైతు ముంగిట్లో శాస్త్రవేతలు" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే




**అశ్వారావుపేట/మన ప్రజావాణి, (ఏప్రిల్ 27):** అశ్వారావుపేట మండలం తిరుమలకుంట గ్రామంలో సోమవారం రోజు నిర్వహించిన "రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు" ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేయడం, తక్కువ యూరియా వాడి సాగు ఖర్చులు తగ్గించడం, సాగు నీటి యాజమాన్యం, వ్యవసాయానికి అవసరం అయిన ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందులు కొనుగోలు వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం అశ్వారావుపేటలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారీ పరిధిలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, తిరుమలకుంట సర్పంచ్ కె.రాజేష్, రెడ్డిగూడెం సర్పంచ్ వెంకట్ రమణ, టెలికాం అడ్వైసరీ కమిటీ సభ్యుడు పి.రామలక్ష్మయ్య, ఎంపీడీఓ బి.అప్పారావు, అగ్రికల్చర్ కాలేజ్ డీన్ హేమంత్ కుమార్, అగ్రికల్చర్ ఏడి రవి కుమార్, అగ్రికల్చర్ ఏఓ శ్రీనివాస్, తిరుమలకుంట గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గంజ్ ఏరియా కిరాణా వ్యాపారుల '0' దందా...?

- దిగుమతి ట్రక్ రిసిప్టులు ఉండవు..?
- తూతూ మంత్రంగా ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు..?
- సివిల్ సప్లై అధికారుల అండదండలు మెండుగా..?
- సరుకులు అమ్మడానికి అథారిటీ లైసెన్సులు లేవు..?
- మూడు పువ్వులు ఆరు కాయలుగా గంజ్ ఏరియా వ్యాపారస్తుల దందా..?





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం గంజ్ మార్కెట్ యార్డ్ ఏరియాలో ఉన్న కిరాణా వ్యాపారుల "జీరో" దందాను సివిల్ సప్లై అధికారుల అండదండలతో మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారని ప్రజా ప్రతినిధులు , పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. గంజ్ వ్యాపారులు ఎక్కడ నుండి సరుకులను దిగుమతి చేసుకుంటున్నారో వాటికి సంబంధించిన బిల్లులు ఉండవు..?ఇలాంటి సరుకులను వ్యాపారులు అమ్మడానికి సరియైన అథారిటీ లైసెన్సులు ఉన్నాయా లేవా కూడా తెలియని పరిస్థితి. గంజ్ ఏరియాలో ఉన్న కిరాణా షాపులలో ఎలుకలు పందికొక్కులు స్వైర విహారం చేస్తున్న పట్టించుకోని షాపు యజమాన్యులు. అవి తింటున్న చిరుధాన్యాలు అనగా బెల్లం , పల్లిలు , చక్కెర , పప్పు దినుసులను తింటూ ఉంటాయి. అలాంటి వాటిని షాపులకు వచ్చే వినియోగదారులకు అమ్ముతున్నారు. షాపులలో కందిపప్పు , శనగపప్పు , పెసరపప్పు , ఎర్ర పప్పు ఇలాంటి పప్పులలో నాలుగు రకాలు ఉంటాయి. వీటిలో ఇది ఒకటో నెంబర్ పప్పు అని చూపించి మూడో నెంబర్ పప్పును వినియోగదారులను అంట కడుతూ మోసం చేస్తున్నారు. కిరాణా షాపులలో అమ్మే వాడికి సరైన బిల్లులు ఉండవు..? షాపులకు దిగుమతి చేసే ట్రక్ రిసిప్టివ్ లు ఉండవు..? వాటికి ఎలాంటి జీఎస్టీలు ఉండవు..? ఎందుకంటే వీళ్లు సివిల్ సప్లై అధికారుల అండదండలతో వారికి తగిన విధంగా ముడుపులు చెల్లిస్తూ వ్యాపారస్తులు పబ్బం కడుపు కుంటూ మధ్యతరగతి ప్రజలను భారీ స్థాయిలో మోసం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. గంజ్ ఏరియాలో ఉన్న వ్యాపారులను ఫుడ్ సేఫ్టీ , సివిల్ సప్లై అధికారులు సరియైన తనిఖీలు నిర్వహిస్తే భారీ స్థాయిలో వారు చేస్తున్న జీరో దందాలను బట్టబయలు చేయవచ్చునని పట్టణ ప్రజలు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. పొట్ట చేత పట్టుకుని బతుకుతెరువు కోసం చాలామంది భువనగిరి పట్టణంలో వలస వచ్చి రెక్కలు ముక్కలు చేసుకొని గంజ్ మార్కెట్ యార్డ్ లో ఉన్న షాపులలో పప్పులు కొనుక్కొని వెళ్తే ఆ పప్పు కాస్త కూడా కాదు. దానితో కాయ కష్టానికి పోయే కూలీలకు చివరకు పచ్చడి మెతుకులే దిక్కవుతున్నాయి. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ను నిషేధించమని చెబుతున్నప్పటికీ గంజ్ ఏరియాలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్లు అమ్ము తున్నారు. కొన్ని కిరాణా షాపులలో చక్కెరతో పాటు యూరియా బస్తాలు వేసి విక్రయిస్తున్నారు,వినియోగదారులు షాపులలో యూరియా బస్తాలు ఎందుకు అమ్ముతున్నారు అని అడిగితే మీకెందుకు కావాలంటే సరుకులు తీసుకువెళ్లండి లేకుంటే లేదు అంటూ వినియోగదారులపై ఎదురు దాడికి దిగుతున్నారు. అధికారులు సరైన తనిఖీలు నిర్వహించి కిరాణం షాపులలో యూరియా బస్తాలను వేయించకుండా చూడాలని వినియోగదారులు కోరుతున్నారు. "జీరో" దందాపై సివిల్ సప్లై అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. గంజ్ ఏరియా వ్యాపారస్తులపై అధికారుల తీరు ఎలా ఉండబోతుందో వేచి చూద్దాం.

# కుసంగి గ్రామంలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణలో ప్రతి నియోజకవర్గంలోని గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ శాఖ బిఆర్ఎస్ అధ్యక్షుడు జెండాను ఎగరవేయాలని బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ మరియు అందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు టేక్మాల్ మండలం కుసంగి గ్రామంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ప్రభుత్వ ఏర్పాటె లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు లింగమయ్య కార్యదర్శి తలారి సురేష్ మాజీ గ్రామ ఉపాధ్యక్షుడు కుంట రాములు, కార్యకర్తలు అంతపల్లి కిష్టయ్య, బిక్షపతి, ఈసామొద్దీన్ మరియు తదితరులు పాల్గొన్నారుద

# వాహనాలకు డీజిల్ లేకపోవడంతో. రవాణా వాహనదారులు ఇబ్బందులు తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ అందుబాటులకు తేవాలి టి యు సి ఐ డిమాండ్



**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు ఏప్రిల్ 27 (ప్రజావాణి):** శ్రీశైలం నియోజకవర్గం లో స్థానిక టి యు సి కార్యాలయంలో స్టేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై. ఆశీర్వాదం మాట్లాడుతూ ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో కొన్ని పెట్రోల్ బంకులలో డీజిల్ ఉన్నప్పటికీ అదనంగా రేట్లు పెంచి అమ్ముతున్నారని వాహనదారులు గంటల తరబడి పెట్రోల్ బంకుల దగ్గర డీజిల్ కోసం బడి కాపులు కాస్తున్నారని. భారీగా వాహనాలు డీజిల్ లేకపోవడంతో రవాణా సౌకర్యం నిలిచిపోయిందని ఎమర్జెన్సీగా వాహనాలు బయలుదేరాలి అంటే డీజిల్ కొరత ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ బంకులకు డీజల్ నిలువలు ఉండేటట్టు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో కలగజేసుకొని డీజిల్ సమస్యలు పరిష్కరించబడిన చూడాలని టి యు సి ఐ జిల్లా కమిటీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోరడమైనది

# మల్కాపూర్‌లో శ్రీ పార్వతి మరకత రాజరాజేశ్వర స్వామి దివ్య ప్రతిష్ట మహోత్సవం ఘన ప్రారంభం

- వేద మంత్రోచ్చారణల మధ్య వైభవంగా పూజా కార్యక్రమాలు -- భక్తుల భారీ రద్దీ.







**కొండాపూర్, ఏప్రిల్ 27 (ప్రజావాణి):** కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో భక్తి శ్రద్ధలతో, వేద మంత్రోచ్చారణల నడుమ శ్రీ పార్వతి మరకత రాజరాజేశ్వర స్వామి వారి దివ్య ప్రతిష్ట మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. పవిత్రమైన తటాకతీరంలో శతాబ్దాలుగా పూజలు అందుకుంటూ అనేక గురువర్యుల ఆశీస్సులు పొందిన ఈ ఆలయాన్ని వాస్తు, శాస్త్ర నియమాల ప్రకారం కృష్ణశిలతో అద్భుతంగా పునర్నిర్మించారు.మహోత్సవం మొదటి రోజు సోమవారం ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం దీక్ష ధరాణ, మంటప ప్రవేశం, పుణ్యవచనం, మాతృక, యోగిని వాస్తు, క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతోభద్ర మండల దేవత ఆవాహనం, ప్రధాన కలశ స్థాపన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అగ్ని ప్రతిష్ట, గణపతి హోమం, విగ్రహ నయనం, ప్రతిమ శోధనం, సంకీర్తనం, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు భక్తి భావంతో కొనసాగాయి.ఈ మహోత్సవానికి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని అనుగ్రహం పొందుతున్నారు. మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.ఈ దివ్య ప్రతిష్ట మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

# లోకకల్యాణార్ధం పంచమఠాలలో పూజాదికాలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 27 (ప్రజావాణి):**లోక కల్యాణార్ధం పంచమఠాలలో ఈ రోజు (27.04.2026) ఉదయం విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతి మఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది.కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్ని పఠించారు.ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి.కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి.కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి.శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి.కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది.

# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

- తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసినా నాయకులు
- జై తెలంగాణ ,జై కేసీఆర్ అంటూ నేతల నినాదాలు...






**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :**భారత రాష్ట్ర సమితి 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ చౌక్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి జై తెలంగాణ , జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు. వాహనదారులకు స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బి అర్ ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేసుకున్నామని ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు అరిగోసపడుతున్నారని , తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి వెనక్కి వెళ్లిందని ఆరోపించారు. ప్రజలంతా బాపు కేసీఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ సచ్చుడో ,తెలంగాణ వచ్చుడో అనే నినాదం తో ఉద్యమం కొనసాగిందని గుర్తు చేశారు.. 26 ఏండ్ల ప్రస్థానంలో 13ఏండ్లు ఉద్యమ పార్టీగా ఆ తర్వాత 10 ఏండ్లు పాలక పార్టీగా ఎన్నో చారిత్రక ఘట్టాలకు, అభివృద్ధి నమూనాకు వేదికగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం అనే పదాలకే కొత్త భాష్యం చెబుతూ దేశానికే మార్గదర్శకంగా బీఆర్ఎస్ నిలిచిందని కొనియాడారు.

# పలాస డివిజన్లో మెడికల్ షాపుల్లో మందులు అమ్మకాలు పై అధికారులు చర్యలు తీసుకోక పోతే ఉద్యమ తప్పదు

- ఉద్దాన విప్లవ పార్టీలు నేతలు డిమాండ్
- డాక్టర్ సీటీ లేకుండా మందులు అమ్మకాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..
- కొన్న మందులు వాడిన రోగులు ప్రమాదము వస్తె ఎవరినీ ప్రశ్నించాలి ..
- డ్రగ్ అండ్ కెమిస్ట్రీ అనుమతులు లేకుండా మందులు అమ్మకాలు పై చర్యలు తీసుకోవాలి







**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస డివిజన్ లో నీ మందులు షాపుల్లో కొన్న మందులకు బిల్లులు ఇవ్వడం లేదు. డాక్టర్ చీటి లేకుండా మందులు అమ్మకాలు చేస్తున్నారని వారు వ్యక్తము చేస్తున్నారు.ఈ మేరకు ఉద్దాన విప్లవ పార్టీలు నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర నేత మద్దెల రామారావు అలాగే జనశక్తి నేత కోనేరు రమేష్ అంతే కాకుండా న్యూమోక్రసీ సీనియర్ నేత జుత్తు వీరాస్వామి లు మాట్లాడుతూ ఇక్కడ మందులు షాపులు ల్లో మందులు అమ్మేందుకు వీలుగా సర్కార్ అనుమతులులేకుండా మందులు అమ్మకాలు చేస్తున్నారని వారు తెలిపారు ఒరిజినల్ మందులకు బదులుగా జనరిక్ మందులు అమ్మకాలు చేస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.. డ్రగ్ అండ్ కంట్రోల్ అధికారులు మౌనం ఎందకో అర్థము కావడము లేదని వారి మండి పడ్డారు.. ఇప్పటి కైన ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని పలాస డివిజన్లో మెడికల్ షాపుల్లో అక్రం అమ్మకాలపై నిజాలు వెలుగులోకి తేవాలని వారు తెలిపారు..నిజానికి కొన్న మందులకు బిల్లులు ఇవ్వకుండా మందులు అమ్మకాలు చేస్తున్నారూ..వాస్తవానికి ఇక్కడ ఏ మందుల్లో ను బిల్లు బుక్కులే లేకుండా మందులు అమ్మకాలు చేస్తున్నారని వారు తెలిపారు. అప్పటి కైన ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని పలాస డివిజన్ లో మందులు అమ్మకాలు పై నిజాలను బయటకు తేవాలని విప్లవ పార్టీ నేతలు డిమాండ్ చేశారు..

సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర నేత మద్దెల రామారావు పోటో..
(2) జనశక్తి నేత కోనేరు రమేష్ పోటో
(3)న్యూడెమోక్రసీ సీనియర్ నేతలు పుచ్చ వీరాస్వామి.లు మాట్లాడినా వారి లో ఉన్నారు

# యశ్వంత్‌కు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పదవి



సంగారెడ్డి జిల్లాకు చెందిన యశ్వంత్‌కు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పదవి లభించింది.ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కాంతి కిరణ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ నియామకం సందర్భంగా యశ్వంత్ ఆనందం వ్యక్తం చేస్తూ, పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ వర్గాల అభివృద్ధి, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.బీజేపీ సిద్ధాంతాలు, విధానాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా ఆయనకు ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. తాను సమాజ సేవలో మరింత చురుకుగా పాల్గొని, పార్టీ అభివృద్ధికి తోడ్పడతానని తెలిపారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ప్రారంభోత్సవాలు తప్ప కొనుగోలు ఏవి?

- ధాన్యం,మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వం తీవ్ర జాప్యం.
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని మాటలు చెబుతున్నారు తప్ప ఆచరణలో తీవ్రమైన ఆలస్యం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి మధిర వ్యవసాయ మార్కెట్ లోని ధాన్యం రైతులను కలసి మాట్లాడి పరిస్థితులను తెలుసుకొని తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నియోజకవర్గ కేంద్రంలో ధాన్యం రైతులు తమ పంటను ఆరబోసి వారాలు గడుస్తున్న ఇంతవరకు ఒక్క గింజను కూడా కొనుగోలు చేయలేదని ధాన్యమును ఇక్కడి నుండి తరలించలేదని రైతులు వాపోతున్నారు, రోజువారి మారుతున్న వాతావరణ పరిస్థితులు దృశ్య వ్యవసాయ మార్కెట్ లో పడిగాపులు కాయటం జరుగుతుందని రైతులు జూలకంటి రంగారెడ్డి ఎదుట వాపోయారు. గన్ని బ్యాగులు ఎప్పుడు వస్తాయో, ఎప్పుడు కాటా వేస్తారో, ఎప్పుడు లోడ్లను తరలిస్తారో, ఎప్పుడు పంట డబ్బులు తమ అకౌంట్లో జమ అయితాయో, అంతా అయోమయంగా ఉందని అన్నారు. రైతుల పట్ల ప్రభుత్వ పనితీరు ఇంత నిర్లక్ష్యంగా ఉండడం ఏమిటి అని ప్రశ్నించారు? ఉపముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం లోని ఇలాంటి పరిస్థితి ఉంటే రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితి చెప్పనక్కరలేదని అన్నారు. పలు గ్రామాలలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను తీసివేసి రైతులను నిరుత్సాహ పరుస్తున్నారని అన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, గన్ని బ్యాగులను సప్లై చేయాలని, కాటాలు వేయాలని కాటాలు వేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలులో మరియు మొక్కజొన్నలు కొనుగోలులో అవసరం లేని షరతులు విధించి, రైతులు అందరూ తమ పంటను అమ్ముకునేందుకు అవకాశాన్ని లేకుండా చేశారని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన బస్తాల సంఖ్య కంటే ఎక్కువగా పండించిన రైతులు తమ పంటను ఎక్కడ అమ్ముకోవాలని ప్రశ్నించారు? ఆన్లైన్ సమస్యలు పట్టాదార్ పాస్ బుక్ సమస్యలు కౌలు రైతుల సమస్యలు ఉన్న పంటను రైతులు ఎక్కడ అమ్ముకోవాలి అని అన్నారు. కాబట్టి వట్టి వాగ్దానాలు పక్కన పెట్టి వెంటనే రైతాంగం పండించిన పంటను షరతులు లేకుండా కొనుగోలు చేసి డబ్బులను ఎకౌంట్లో వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మరియు కిలారి సురేష్ మండవ పనింద్ర కుమారి రైతులు పాల్గొన్నారు

# విదేశీ ఖైదీలను జోగిపేటకు తరలించడం

**సంగారెడ్డి విలేకరి (కంది )** హైదరాబాద్ నగరంలో తీవ్ర నేరారోపణలు ఎదుర్కొంటున్న విదేశీ ఖైదీలను సోమవారం జోగిపేటకు తరలించడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మొత్తం 13 మంది విదేశీ ఖైదీలను---వారిలో 10 మంది పురుషులు, 3 మంది మహిళలు---భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య 'ట్రాన్సిట్ హోం ఫారినర్స్' జైలుకు తరలించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.ఈ ఖైదీలు వివిధ గంభీర నేరాలకు సంబంధించి హైదరాబాద్‌లో అరెస్టు చేయబడి, కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్ ఖైదీలుగా జోగిపేట జైలులో ఉంచినట్లు సమాచారం. వీరి తరలింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎస్కార్ట్ వాహనాలు, అదనపు పోలీసు బలగాలతో వీరిని జాగ్రత్తగా తరలించారు.విదేశీ ఖైదీల రాకతో జోగిపేట జైలు పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. జైలుకు వచ్చే, వెళ్లే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, అనుమతి లేకుండా ఎవరూ జైలు సమీపానికి రాకుండా చర్యలు తీసుకున్నారు.ఇదిలా ఉండగా, ఖైదీల వివరాలు, వారి కేసుల పురోగతిపై అధికారులు ఇంకా పూర్తి వివరాలు వెల్లడించలేదు. అయితే, వీరిపై నమోదైన కేసులు తీవ్రమైనవిగా ఉండటంతో విచారణను వేగవంతం చేసే అవకాశం ఉందని సమాచారం.ఈ పరిణామం నేపథ్యంలో జోగిపేటలో భద్రతా చర్యలు మరింత బలోపేతం చేయబడుతున్నాయి. స్థానిక ప్రజల్లో కూడా కొంత ఆందోళన వ్యక్తమవుతున్నప్పటికీ, పోలీసులు పరిస్థితిని పూర్తిగా నియంత్రణలో ఉంచామని భరోసా ఇస్తున్నారు.

# మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రాయికల్ :ఏప్రిల్ 27(ప్రజావాణి):**రాయికల్ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామ గ్రామాన పార్టీ జెండాలు ఎగురవేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ 70 లక్షల మంది రైతులకు కరోనా లాంటి క్లిష్ట సమయాల్లో కూడా రైతుబంధు అందించారని, కరెంటు కష్టాల రాష్ట్రాన్ని 24 గంటల విద్యుత్తు రాష్ట్రంగా మార్చాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్,ప్రధాన కార్యదర్శి కొండపల్కుల రత్నాకర్ రావు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఎస్సీ కమిషన్ ను ఆశ్రయించిన ఎట్లా ఎర్రవల్లి దళితులు

- న్యాయం జరిగేవరకు పోరాటం ఆగదు: శంకర్



**షాబాద్, ఏప్రిల్ 27 ( ప్రజావాణి )**సామూహిక దాడికి గురైన రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని ఏట్ల ఎర్రవల్లి గ్రామ దళితులు నిందితులను అరెస్ట్ చేయాలని జాతీయ ఎస్సీ కమిషన్ ను ఆశ్రయించారు.దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ ఆధ్వర్యంలో సోమవారం నాడు హైదరాబాదులోని జాతీయ ఎస్సీ కమిషన్ కార్యాలయంలో డైరెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఇందుకు స్పందించిన డైరెక్టర్ చేవెళ్ల ఏసీపికి ఫోన్ చేసి నిందితుల పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ దళితుల స్థలాన్ని ఆక్రమించేందుకు ఆధిపత్య వర్గాలు ప్రయత్నించడంతో వ్యతిరేకించిన దళితులపై సురేందర్ రెడ్డి నాయకత్వంలో దాడి చేసి హత్య ప్రయత్నం చేశారని ఆరోపించారు.దళిత సర్పంచిని తన ఏజెంట్లుగా మార్చుకొని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి దళితులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ గ్రామంలో శాంతిభద్రత సమస్యలను సృష్టిస్తున్నారని అన్నారు. దళితులపై దాడి చేసిన సంఘటనలో సురేందర్ రెడ్డి మరో పదహారు మందిపై ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు అయినందున నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నెల 30 న గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి గ్రామస్తులకు ఎస్సీ ఎస్టీ అత్యాచారాల చట్టంపై అవగాహన కల్పించాలన్నారు.నిందితులపై చర్య తీసుకోవడంలో పోలీసులు నిర్లక్ష్యాన్ని వివక్షను పాటిస్తే భవిష్యత్తులో ఆందోళనలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత భోజన ఫ్రెంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన బాధితులైన మలికి నరసింహ నరేందర్ బాబు జగన్, న్యాయవాది ప్రభాకర్, డి బిఎఫ్ నాయకురాలు శారద తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటు లోకి తేవడం అభినందనీయం..

- నగరాలకు ధీటుగా కోదాడ లో ధరణి వైద్య శాల...
- పూర్తి వ్యాపార ధోరణి లో కాకుండా సేవా భావం తో వైద్య శాల లో పేదలకు సేవలు అందించాలి..
- నాణ్యమైన వైద్య సేవల తో ధరణి వైద్యశాల పేరు తెచ్చుకోవాలి..
- ధరణి హాస్పిటల్ ప్రారంభోత్సవంలో కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు..





**కోదాడ, ఏప్రిల్ 27/ ప్రజావాణి** పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటు లోకి తేవడం అభినందనీయం అని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. సోమ వారం కోదాడ పట్టణంలోని పశువుల సంత బజారులో నూతనంగా నిర్మించిన ధరణి హాస్పిటల్ ను ఆమె ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ కారింగుల ఉమా అంజన్ గౌడ్, నిర్వాహకులు డాక్టర్ కరుణ శ్రీ, గుజ్జల సాత్విక్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు,ఏటుకూరి రామారావు,బడ్డం కృష్ణారెడ్డి పార్ధు ,ప్రసాద్, కొత్తమాసు జనార్ధన్ రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రెసిడెంట్ బొల్లి రాంబాబు, సురేష్ అనుతిష్య డాక్టర్ శ్రీనివాస్, గొండ్రియాల పి ఏ సి ఎస్ మాజీ చైర్మన్ నర్సిరెడ్డి, రాము ట్రాన్స్ఫర్ట్, చల్లా సైదయ్య , రావేళ్ళ కృష్ణ ,అప్జల్ మాజీ యం పి టి సి శాంతినగర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గో సంరక్షణ చేపట్టాలని తహసీల్దార్ కు విజ్ఞాపణ పత్రం అందజేత

- గో ఆరాదన గో ప్రచార ఉద్యమ ప్రతినిధి ధ్యాప దేవయ్య



**మన ప్రజావాణి/ఎల్లారెడ్డిపేట:** మండల కేంద్రంలో గో ఆరాధన దినోత్సవాన్ని పురస్కరించుకొని గోవుల సంరక్షణ చేపట్టాలని కోరుతూ ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ సుజాత కు సోమవారం గో ఆరాధన,గో ప్రచార ఉద్యమ ప్రతినిధి ధ్యాప దేవయ్య ఆధ్వర్యంలో విజ్ఞాపన పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గో ఆరాధన ప్రచార ఉద్యమ ప్రతినిధి ధ్యాప దేవయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతో సహా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు భారతీయ సంస్కృతి రాజ్యాంగానుసారంగా అహింసా మార్గంలో భారతీయ గో అంశ రక్షణ కొరకు జరిగే ఆరాధన కార్యక్రమాలను గౌరవించి ఆదరించాలని ఆయన కోరారు.భారతదేశంతో పాటు మన రాష్ట్రంలో,జిల్లాలో,మన మండలంలో మన గ్రామంలో గోహత్యను రూపుమాపుట కొరకు అందరూ కృషి చేయాలని అందుకు అధికారులు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.గో సేవ కొరకు కేంద్ర చట్టమును గో సేవ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.గో పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేసి వేద లక్షణాలు కలిగి ఉన్న గో ఆధారిత పంచగవ్య ఉత్పాదనల కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.ఈ గో సేవ,గో రక్షణ,గో ఆరాధనకు సంబంధించి దేశవ్యాప్తంగా జరిగే నిస్వార్థ సేవలో ప్రచారం చేయాలన్నారు.గో ఆరాధన దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 27వ తేదీన రాజకీయ పార్టీలకు అతీతంగా గోమాత సంరక్షణ కొరకు తహసిల్దార్ సుజాత ద్వారా భారత రాష్ట్రపతి,ప్రధానమంత్రి,ము ఖ్యమంత్రికి విజ్ఞాపన పత్రాలు అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బండారి బాల్ రెడ్డి,వివిధ పార్టీల ప్రతినిధులు గుండాడి వెంకట్ రెడ్డి,చెన్ని బాబు,దుంపెన రమేష్,తిరుపతిరెడ్డి, తడకల దేవరాజు,మాలోత్ సాయి కిరణ్ నాయక్,మిర్యాలకర్ బాబు,వంగల రాజు,తదితరులు పాల్గొన్నారు..

# నిబంధనల మేరకే పెట్రోల్ సరఫరా చేయాలి: తహసీల్దార్ పార్వతి



**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 27**ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పెట్రోల్, డీజిల్ సరఫరా చేయాలని తహసీల్దార్ పార్వతి సూచించారు. సోమవారం స్థానిక ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో ఆమె ఆకస్మిక సోదాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పెట్రోల్ బంకుల్లో తగిన నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు ఆదేశించారు. ముఖ్యంగా క్యాన్లు, బాటిళ్లలో పెట్రోల్, డీజిల్ ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వాహనాలకు మాత్రమే ఇంధనం సరఫరా చేయాలని తెలిపారు.ఇందులో భాగంగా కారుకు 15 లీటర్లు, లారీకి 50 లీటర్లు, బస్సుకు 100 లీటర్లు, స్కూటర్‌కు 2 లీటర్ల వరకు మాత్రమే ఇంధనం అందించాలని సూచించారు. అనంతరం పెట్రోల్ పంపులను పరిశీలించి కొలతలు, పరికరాల పనితీరును తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ భరత్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

- జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు బాన్నె వెంకన్న.
- కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష: ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్





**చెన్నారావుపేట ఏప్రిల్ 27(ప్రజావాణి) :**మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు, కార్యకర్తలు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో బిఆర్ఎస్ జెండాను మండల అధ్యక్షులు బాల్నే వెంకన్న ఆవిష్కరించారు. జై తెలంగాణ జై కేసీఆర్ అనే నినాదాలతో పార్టీ కార్యాలయ పరిసరాలు మారుమోగాయి.

కేసీఆర్ పాలన – తెలంగాణకు స్వర్ణయుగం

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పార్టీ అధ్యక్షుడు ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కేసీఆర్ పార్టీని స్థాపించి, నాడు అసాధ్యమన్న రాష్ట్రాన్ని సుసాధ్యం చేశారని కొనియాడారు. కేసీఆర్ నాయకత్వంలో గడిచిన పదేళ్లలో తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రపథాన నిలిచిందని గుర్తు చేశారు.రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో కేసీఆర్ రైతన్నలకు వెన్నుదన్నుగా నిలిచారని పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ బీడు భూములను సస్యశ్యామలం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు, కల్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్ల వంటి పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని వివరించారు.

కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని నాయకులు స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఆయన నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.?ఈ కార్యక్రమంలో పార్టీ మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలల భద్రత డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాలు



**మన ప్రజావాణి/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్నటువంటి కిశోర బాలికలకు ఐసిడిఎస్ సూపర్వైజర్ వనిత కిషోర్ బాలికలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.ఆరోగ్యం విద్య భవిష్యత్తుపై ఏ విధంగా మెదులుకోవాలి అనే విషయాలను వివరించారు.గ్రామంలో యువకులు డ్రగ్స్ సిగరెట్లు తాగకుండా తల్లిదండ్రులు వారిపై ప్రత్యేక దృష్టి గురించి వారు చెడు అలవాట్లకు పాల్పడకుండా జాగ్రత్తగా ఉండాలని డ్రగ్స్ రహిత గొల్లపల్లి చేసుకోవాలని ఎస్ఐ రాహుల్ రెడ్డి వివరించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత,ఎస్సై రాహుల్ రెడ్డి,సర్పంచ్ కొండ రమేష్ గౌడ్,ఉమెన్ రైట్స్ తెలంగాణ స్టేట్ డిప్యూటీ చైర్మన్ మహమ్మద్ లాల,జిపిఓ సుజాత రాజేశ్వరి,ఏఎన్ఎం రిథిక,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ,అంగన్వాడీ టీచర్లు మంజుల శ్రీమతి అనిత జ్యోతి,ఆశా కార్యకర్తలు అందే జ్యోష్న దేవలక్ష్మి పాటి శోభ,పాలక వర్గ వార్డు సభ్యులు వివిధ పార్టీల నాయకులు,తల్లులు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలి



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 27:**అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని గరిడేపల్లి మండలం గారకుంటతండ గ్రామ సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ నాయక్ అన్నారు. సోమవారం గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఎండను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ ఉదయం 06గంటలకు వచ్చి 10గంటల వరకు పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు టెంట్ మరియు మంచి నీరు, మెడికల్ కిట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గౌతమి సుధాకర్, గరిడేపల్లి మాజీ సర్పంచ్ మంగతి సైదానాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, వార్డు సభ్యులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధియే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

● వీరాపూర్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**బెజ్జంకి, ఏప్రిల్ 27(ప్రజావాణి)** గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, "గ్రామాల్లో రోడ్లు బాగుపడితేనే ఊరు అభివృద్ధి చెందుతుంది" అనే లక్ష్యంతో సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం వీరాపూర్ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మానకొండూర్ శాసనసభ్యులు, ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు, గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలుముల సతీష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ అన్నాడి లత, వార్డు సభ్యులు ముంజ శ్రీనివాస్, రడం బాలయ్య, చుక్క సమీకృత్, ఉప్పునీటి రాకేష్, మాజీ సర్పంచ్ బాలసుందరరావు, మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎండలు మండిపోతున్నాయి ప్రజలు అప్రమత్తంగా ఉండండి.

● తవణంపల్లి ఎమ్మార్వో మాధవరాజు



**తవణంపల్లి ఏప్రిల్ 27 ప్రజావాణి:** తవణంపల్లి మండలంలో ఎండలు మండిపోతున్నాయి, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ మాధవరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉదయం 6 నుంచి 11 గంటల వరకు, మాత్రమే బయట తిరగాలని సాయంత్రం 4 గంటల తర్వాత పనులు చేసుకోవాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నం బయట తిరగడం ప్రమాదకరమని తగినంత నీరు, మజ్జిగ, కొబ్బరినీళ్లు తీసుకోవడం మంచిదని, ఎండలో వెళ్లేటప్పుడు టోపీ, సన్ గ్లాసెస్, కాటన్ బట్టలు ధరించాలని, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు, జాగ్రత్త కలిగి ఉండాలని అవసరమైతే తప్ప బయటకు రాకూడదని తెలిపారు. అనంతరం రెవెన్యూ సమస్యల పైన ప్రజలనుండి వినతులు స్వీకరించామని వాటిలో పట్టాదారు పాసుపుస్తకాల కరెక్షన్, రీ సర్వే తప్పుల తడకలు, పలు సమస్యలను పరిష్కరించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# మైసమ్మ గుడి నిర్మాణ దాత మహేందర్ గౌడ్ ప్రత్యేక పూజలు



**షాబాద్, ఏప్రిల్ 27 ( ప్రజావాణి)**షాబాద్ మండల పరిధిలోని మాచన్ పల్లి గ్రామంలోనీ మైసమ్మ గుడి నిర్మాణ దాత శ్రీ ఓం డెవలపర్స్ చైర్మన్ మహేందర్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక హోమాలు, అర్చనలు ఘనంగా నిర్వహించగా, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అంతిరెడ్డి గూడ మహేందర్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి పూజలు చేసి గ్రామ ప్రజల సుఖశాంతి కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డమీద వెంకటయ్య, స్థానికు లు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ అభివృద్ధికి తాను ఎప్పటికీ కట్టుబడి ఉంటానని మహేందర్ గౌడ్ తెలిపారు.

# శనిగరం చెరువు వద్ద బహిరంగ మద్యం సేవించిన ఇద్దరిపై కేసు నమోదు చేసిన

● కోహెడ ఎస్సై అభిలాష్



**కోహెడ,ఏప్రిల్ 27(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా కోహెడ మండల పరిధిలోని శనిగరం చెరువు కట్ట వద్ద బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఇద్దరిని పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ అభిలాష్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ కనకయ్య, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, కానిస్టేబుల్ రాజు కలిసి అక్కడ తనిఖీలు నిర్వహించగా ఇద్దరు వ్యక్తులు మద్యం సేవిస్తున్నట్లు గుర్తించారు. పట్టుబడినవారు సంపంగి రాకేష్ (తండ్రి కనకయ్య, మేడిపల్లి, చిన్నకోడూరు మండలం) మరియు సంపంగి రాజశేఖర్ (తండ్రి కనకయ్య, శనిగరం, కోహెడ మండలం)గా గుర్తించారు. వీరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇకపై బహిరంగ ప్రదేశాల్లో, ముఖ్యంగా చెరువు పరిసరాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై అభిలాష్ హెచ్చరించారు.

# గుంజపడుగు ఇందిరమ్మ ఇళ్ల 70 మంది లిస్టులో 18 మందిని ఎందుకు రిజెక్ట్ చేశారు.

● 18 ఇండ్లు ఎవరికి ఇస్తున్నారు.



**గుంజపడుగు. మన ప్రజావాణి.** మంత్రి మండలం గుంజపడుగు గ్రామంలో 70 మంది ఇందిరమ్మ ఇల్లు అర్హులుగా గుర్తించి కేవలం 12 మందికి మాత్రమే ఇటీవల ప్రోసిడింగ్ కాపీలు ఇచ్చినారు అంటే మిగతా 18 మంది అర్హులు కాదా ఈ అర్హులు కాని వారిని ఏ ఉద్దేశంతో ఎంపిక చేశారు అర్హులు అయితే ఏ కారణంగా ప్రోస్టింగ్ ఇవ్వకుండా ఆపారు గ్రామానికి 52 మాత్రమే ఇచ్చారు మొదటి లిస్టు 70 మందికి పూర్తిగా ప్రకటించిన తర్వాత రెండో లిస్టులో గుంజపడుగు గ్రామం మేజర్ గ్రామపంచాయతీ అయినందున 200 ఇండ్లు కేటాయించి గ్రామానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ మొదటి లిస్టు ప్రకటించి ప్రొసీడింగ్ రానివారికి మరోసారి పరిశీలన చేసి ఇల్లు కేటాయించాలని కోరుతూ ఈరోజు పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మంతిని మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్ కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఎలుక సదానందం మరియు లబ్ధిదారులు అక్కపాక సతీష్ చింతల జయ తిరుపతి స్వాతిలు పాల్గొన్నారు

# ప్రభుత్వ నిర్లక్ష్యము వల్లే గ్యాస్,పెట్రోల్ కొరత ఏర్పడింది..

■ కూటమి ప్రభుత్వ వైఫల్యంతోనే ఇంధన వనరులు కొరత ఏర్పడింది
■ నాడు వంట గ్యాస్.. నేడు పెట్రోల్, డీజల్ కొరత వల్ల ప్రజలకు ఇబ్బందులు ...
■ వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు




**పలాస ప్రజావాణి ప్రతినిధి :**రాష్ట్రంలో గత నాలుగు రోజులుగా పెట్రోల్, డీజిల్ వంటి ఇంధన వనరులు దొరక్క బంకులు వద్ద ప్రజలు క్యూ కడుతున్నారని, సరుకుల రవాణా నిలిచిపోయిందని, 45 ఏళ్లు ఇండస్ట్రీ అని చెప్పుకునే సీఎం చంద్రబాబు మాత్రం ఈ సంక్షోభం వచ్చినప్పుడు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలియజేస్తూ.., మన రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఈ పరిస్థితికి పూర్తిగా చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం, వైఫల్యం, అనాలోచిత విధానాలే కారణమన్నారు. ఇంధన సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించడంలోకూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వ అసమర్థత కారణంగా సాధారణ ప్రజలు, ఉద్యోగులు, రైతులు, రవాణా రంగానికి చెందినవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, నారా లోకేష్ కనిపించడం లేదన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఆరోగ్యం బాగో లేకపోవడంతో, ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారని, చంద్రబాబు చేతులు ఎత్తేసారని ఆయన ఎద్దేవా చేశారు. చంద్రబాబు తక్షణం మేల్కొని సొరకాయ కోతలు మాటలు ఆపి నరేంద్ర మోడీతో మాట్లాడి రాష్ట్రంలో ఉన్న పెట్రోల్, డీజిల్ ఇబ్బందుల నుంచి ప్రజలను గట్టెక్కించాలని ఆయన డిమాండ్ చేశారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ రాలేదని, అప్పట్లో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వ్యవస్థలను సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రపంచాన్ని గడగడ లాడించిన కరోనా మహమ్మారి సమయంలో కూడా వైయస్ జగన్ ధైర్యంగా, సమర్థవంతంగా పరిస్థితిని ఎదుర్కొన్నారని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా చంద్రబాబు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని పెట్రోల్, డీజిల్ సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని బమ్మిడి దుర్యోధనరావు డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ మోసపూరిత హామీలతో ప్రజలు విసుగు

● బోడుప్పల్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి
● బోడుప్పల్ లో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మేడిపల్లి ఏప్రిల్ 27( మన ప్రజావాణి)**కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలతో ప్రజలు విసుగు చెందారని బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అన్నారు. బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, మాజీ మేయర్ సామల బుచ్చి రెడ్డి హాజరై తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల పోరాటంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం లక్ష్యం నెరవేరింది అన్నారు. రాష్ట్రం సిద్ధించాక కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి సాధ్యమైందని, 10 ఏళ్లలో బీఆర్ఎస్ ఎన్నో సమస్యలను పరిష్కరించి ప్రజల గుండెల్లో నిలిచిపోయిందన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి రాష్ట్రాన్ని ముందు వరుసలో నిలబెట్టారన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మోసపూరితమైన హామీలు ఇచ్చి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, సీనియర్ నాయకుడు కొత్త రవి గౌడ్, కాటేపల్లి రామచంద్రారెడ్డి, బంధార శ్రీధర్ గౌడ్, కొత్త చక్రపాణి గౌడ్, బొమ్మక్ విశ్వనాధ్, జడిగె రమేష్, బంగారం నాగేష్ గౌడ్, రసాల మహేష్ యాదవ్, మీసాల గిరి, బోడగళ్ళ సదానంద్, అలీ ఖాన్, కాటం రాజిరెడ్డి, ఉప్పరి విజయ్, దేవరాజు, తిరుపతి యాదవ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ జెండాతో రెపరెపలాడిన ఎల్లాయిగూడెం

● ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు
● పాల్గొన్న మండల యూత్ అధ్యక్షులు మనోజ్,పార్టీ శ్రేణులు



**చెన్నారావుపేట ఏప్రిల్ 27 (ప్రజావాణి)**మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం పండుగ వాతావరణంలో జరిగాయి. గ్రామ కూడలిలో గులాబీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు.?ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మంచాల మనోజ్ మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు ఎదురబోయిన సాంబయ్య మాట్లాడుతూ.. తెలంగాణ ప్రగతి ప్రదాత కేసీఆర్ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయిలో పార్టీ జెండాను సగర్వంగా ఎగురవేయడం సంతోషంగా ఉందని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉపసర్పంచ్ కందికొండ విజయ్, భాషబోయిన రామలింగం, కందకట్ల రాజారామ్, పుటికల ముత్తయ్య, రాయపూరి సమ్మయ్య, కర్రె దూడయ్య, ఎదురబోయిన నరసింహస్వామి, కుక్కల రామచంద్రు, అర్కాల రాజేందర్, మంద సదానందం, మంద రవికుమార్, కర్రె కుమారస్వామి, మంద జంపయ్య, గాదె తిరుపతి, మంచాల వెంకన్న, గొల్ల అశోక్, గంధం శ్రీనివాస్, ఎదురబోయిన శ్రీను పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పిఠాపురం సెగ్మెంట్ లో రిటైర్మెంట్ ఉద్యోగులు ఆందోళనలు

■ డిప్యూటీ సీఎం పవన్ కు విన్నవించాము ..
■ తమసమస్యలు పరిష్కారం చేయాలి
■ గొల్లప్రోలు లో పదవీ విరమణ చేసిన ఉద్యోగులు నిరసనలు



**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పిఠాపురం సెగ్మెంట్ లోని పదవీ విరమణ చేసిన ఉద్యోగులు సమస్యలు పరిష్కారం కోసం అధికారులు జోక్యం చేసుకొని న్యాయము తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు..ఇక్కడ సమస్యలు తో బాధ పడుతున్న వారికి న్యాయము చేయాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు నగర పంచాయతీ రిటైర్మెంట్ ఉద్యోగులు ఆకలి ఆందోళన మొదలు పెట్టారు. అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ఉబయగోధావరి జిల్లాల ఉపాధ్యక్షుడు డి. నారాయణ మూర్తి ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగులు పాఢా ఆఫీస్ లో సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నారాయణ మూర్తి మాట్లాడుతూ రిటైర్మెంట్ అయ్యి సంవత్సరాలు గడుస్తున్న పెన్షన్ కూడా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకొని వీరి పట్ల దయ చూపాలని కోరారు. పై స్థాయి అధికారులు అన్ని సమస్యలు పరిష్కారం చేసి ఆడిట్ ఆఫీసుకు పంపిస్తే ఈ అధికారులు రిటైర్డ్ పిహెచ్ వర్కర్లు ను చిన్న చూపు చూడటం, సమస్యలు పరిస్కరించకుండా అప్పులు ఊబిలో కూరుకు పోయోలా చూడటం అడిట్ అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం గా నారాయణ మూర్తి విమర్శించారు. ఉపముఖ్యమంత్రి నియోజకవర్గ ఉద్యోగులు కే ఇలా ఉంటే ఎలా అన్నారు. పెన్సన్లు అయినా ఇవ్వండి భిక్షాటన చేసుకొని జీవించడానికి అయినా అవకాశం ఇవ్వాలని పాఢా అధికారులను బ్రతిమాలు కున్నారు. ఈ విషయమై పిఠాపురం మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొంటు ఫైల్ అడిట్ అధికారులు వద్ద ఉందని, 10 రోజులు లో సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్టియు నాయకులు నారాయణ మూర్తి మాట్లాడుతూ 8 సంవత్సాలుగా కార్మికులు అప్పులు పాలయ్యి రోడ్డున పడ్డారని, ఈ విషయం పవన్ కళ్యాణ్ దృష్టి కి తీసుకొని వెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమం లో పొట్నూరి నాగేశ్వరావు, సింగంపల్లి చిన్నారావు, పలవురు ఏఎఫ్టియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తిపాక గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజావాణి శాయంపేట :** మండలం పత్తిపాక గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పసుల ప్రవీణ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు పసుల ప్రవీణ్ జెండా ఆవిష్కరించారు అనంతరం సీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పసుల ప్రవీణ్ మాట్లాడుతూ కేసీఆర్ లేకపోతే బీఆర్ఎస్ పార్టీ లేదు. అసలు బీఆర్ఎస్ పార్టీ అనేది లేకపోతే ఇవాళ ఈ తెలంగాణ రాష్ట్రమే లేదని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గంట శ్యాంసుందర్ రెడ్డి ఉపసర్పంచ్ తుడుం రాజు వార్డు మెంబర్లు గజ్జి రమేష్, గజ్జి రాజు, అంకేశ్వరం సాయి లక్ష్మీ మొగిలి, పోతుగంటి ప్రమీల సారయ్య, కొడిమాల మహేందర్ సీనియర్ నాయకులు బండ నారాయణరెడ్డి, పెద్దిరెడ్డి ఆదిరెడ్డి, చిట్టి రెడ్డి నరసింహారెడ్డి, వైద్యుల సాంబ రెడ్డి, బండ రజినీకర్ రెడ్డి, పల్లె బోయిన రామరాజు, పోతుగంటి సాంబరాజు,తుడుం రవీందర్,పోతుగంటి సుభాష్, తుడుం నాగరాజు, తుడుం ప్రభాకర్, నక్కరాజు, మొగిలి జాఫర్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేటలో ఇంధన కష్టాలు

● పెట్రోల్ బంకుల వద్ద వాహనదారుల బారులు





**చెన్నారావుపేట ఏప్రిల్ 27 ప్రజావాణి :**చెన్నారావుపేట మండల కేంద్రంలో సోమవారం నాడు పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో స్టాక్ నిండుకోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పీఏసీఎస్ బంకులో ఇంధనం అందుబాటులో లేకపోవడంతో, వాహనదారులందరూ సమీపంలోని భారత్ పెట్రోలియం బంకుకు పోటెత్తారు. ఒక్కసారిగా వాహనాల సంఖ్య పెరగడంతో అక్కడ భారీగా క్యూలైన్లు దర్శనమిచ్చాయి. ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా గంటల తరబడి వేచి చూడాల్సి రావడంతో వాహనదారులు అసహనం వ్యక్తం చేశారు. చమురు కంపెనీల నుంచి సకాలంలో లోడ్ రాకపోవడం వల్లే ఈ కొరత ఏర్పడిందని బంకుల యాజమాన్యాలు చెబుతున్నాయి. ఆర్డర్ పెట్టినప్పటికీ సరఫరాలో జాప్యం జరగడంతో వాహనదారులకు ఇబ్బంది కలిగిందని వారు వివరించారు. ముఖ్యంగా డీజిల్ కొరత వల్ల అటు రవాణా రంగం, ఇటు వ్యవసాయ పనులు చేసుకునే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి ఇంధన సరఫరా క్రమబద్ధీకరించేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# కెమెరా సాక్షిగా చేతులు జోడించి సారీ చెప్పిన వైభవ్.. కారణం తెలిస్తే ఫిదా అవ్వాల్సిందే



ఐపీఎల్ 2026లో మరోసారి సంచలనం నమోదైంది. చిన్న వయసులోనే భారీ సిక్సర్లతో విరుచుకుపడుతున్న రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన బ్యాట్‌తో స్టేడియాన్ని షేక్ చేసేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 36 బంతుల్లోనే సెంచరీ బాది ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన రెండో సెంచరీని నమోదు చేశాడు. అయితే ఇంతటి భారీ ఇన్నింగ్స్ ఆడిన తర్వాత వైభవ్ కెమెరా సాక్షిగా తన తండ్రికి చేతులు జోడించి సారీ చెప్పడం ఇప్పుడు అందరి మనసు గెలుచుకుంటోంది. ఈ ఆసక్తికరమైన ఘటన వెనుక ఉన్న అసలు కారణం ఏంటో తెలుసుకుందాం.రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం ఐపీఎల్‌లో మోస్ట్ డేంజరస్ బ్యాటర్‌గా మారిపోయాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసిన వైభవ్, అదే ఊపుతో 36 బంతుల్లో సెంచరీ మార్కును అందుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో ఒక భారతీయుడు సాధించిన అత్యంత వేగవంతమైన సెంచరీగా ఇది నిలిచింది. గత సీజన్‌లో 35 బంతుల్లోనే సెంచరీ కొట్టి రికార్డు సృష్టించిన వైభవ్, ఇప్పుడు మరోసారి అలాంటి మెరుపు ఇన్నింగ్స్ ఆడి అందరినీ ఆశ్చర్యపరిచాడు.మ్యాచ్ ముగిసిన తర్వాత రాజస్థాన్ రాయల్స్ ఒక వీడియోను షేర్ చేసింది. అందులో టీమ్ మేనేజర్ రోమీ భిందర్ వైభవ్‌తో సరదాగా ముచ్చటించారు. “నీ బ్యాటింగ్ చూసి మీ నాన్న చాలా గర్వంగా ఉన్నారు కానీ.. అవుట్ అయిన తర్వాత నువ్వు గ్రౌండ్ లో ఉన్న కోచ్‌ల కాళ్లు ఎందుకు మొక్కలేదు అని అడుగుతున్నారు” అని భిందర్ చెప్పారు. దీనికి వైభవ్ స్పందిస్తూ.. “అవుట్ అయిన తర్వాత చాలా మంది సీనియర్లు అక్కడ ఉన్నారు.. ఆ సమయంలో ఆలోచనల్లో ఉండి కోచ్‌లకు నమస్కరించడం మర్చిపోయాను. నాన్న ఫోన్ చేస్తే దీని గురించి కచ్చితంగా 10 నిమిషాలు క్లాస్ పీకుతారు. అందుకే ముందే సారీ చెబుతున్నాను” అంటూ కెమెరా ముందు చేతులు జోడించి క్షమాపణ కోరాడు.ఈ అద్భుత ఇన్నింగ్స్ ఆడిన తర్వాత ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో వైభవ్ కండరాల నొప్పితో బాధపడ్డాడు. బంతిని ఆపే క్రమంలో ఒక్కసారిగా కాలి కండరం పట్టేయడంతో అతను మైదానాన్ని వీడాల్సి వచ్చింది. దీనిపై వైభవ్ స్పందిస్తూ.. “గత మ్యాచ్‌లో చీలమండకు దెబ్బ తగిలింది. దాని వల్ల కాలిపై ఒత్తిడి పడి హ్యామ్‌స్ట్రింగ్ గాయమైంది. ప్రస్తుతం ఫిజియోల పర్యవేక్షణలో ఉన్నాను. కోలుకుంటున్నాను.. వచ్చే మ్యాచ్ నాటికి కచ్చితంగా ఫిట్ అవుతాను” అని అభిమానులకు భరోసా ఇచ్చాడు.చాలా చిన్న వయస్సులోనే ఐపీఎల్ వంటి పెద్ద వేదికపై తన ముద్ర వేస్తున్న వైభవ్ సూర్యవంశీ మీద ప్రశంసల జల్లు కురుస్తోంది. బ్యాటింగ్‌లో దూకుడు, బయట వినయం కలగలిసిన ఈ కుర్రాడు భారత క్రికెట్ భవిష్యత్తు స్టార్ అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రహానే కూడా వైభవ్ ఆడిన ఇన్నింగ్స్‌ను కొనియాడారు. కేవలం బ్యాటింగ్ మాత్రమే కాకుండా మైదానంలో అతను చూపిస్తున్న క్రమశిక్షణ అందరికీ ఆదర్శమని పలువురు నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.

# లీటరుకు 35 కిలోమీటర్ల మైలేజ్ మారుతీ నుంచి అత్యంత చౌకైన ‘హైబ్రిడ్’ కారు.. ఇక పెట్రోల్ టెన్షన్ ఉండదు!




భారతీయ కార్ల మార్కెట్‌లో ‘మైలేజ్’ అనగానే అందరికీ గుర్తొచ్చే పేరు మారుతీ సుజుకి. ఇప్పుడు తన రికార్డును తనే తిరగరాసేందుకు మారుతీ సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు మనం చూసిన దానికంటే అత్యంత ఎక్కువ ఇంధన సామర్థ్యం కలిగిన కార్లను కంపెనీ తయారు చేస్తోంది. ముఖ్యంగా తన పాపులర్ మోడల్ ‘బాలెనో’ లో సరికొత్త హైబ్రిడ్ టెక్నాలజీని ప్రవేశపెట్టబోతోంది.ఏమిటీ ‘సిరీస్ హైబ్రిడ్’ టెక్నాలజీ?ప్రస్తుతం గ్రాండ్ విటారా వంటి కార్లలో మారుతీ టొయోటా కంపెనీకి చెందిన హైబ్రిడ్ టెక్నాలజీని వాడుతోంది. కానీ ఇప్పుడు మారుతీ స్వయంగా తన సొంత ‘సిరీస్ హైబ్రిడ్’ టెక్నాలజీని అభివృద్ధి చేస్తోంది. సాధారణ భాషలో చెప్పాలంటే.. ఇందులో ఇంజిన్ కేవలం ఒక ‘జనరేటర్’ లాగా పనిచేసి బ్యాటరీని ఛార్జ్ చేస్తుంది. ఆ బ్యాటరీ ద్వారా ఎలక్ట్రిక్ మోటార్ రన్ అయ్యి కారు చక్రాలు తిరుగుతాయి. దీనివల్ల మెకానికల్ లింకేజీ తక్కువగా ఉండి, మైలేజ్ అద్భుతంగా పెరుగుతుంది.ఇది కూడా చదవండి హైదరాబాద్‌లో బంగారం కొనాలా? తక్కువ ధరకే లభించే టాప్-3 ఏరియాలు ఇవే.. ఇక్కడ కొంటే భారీగా ఆదా!కేవలం వడ్డీతోనే రూ.18 లక్షల ఆదాయం.. కోటీశ్వరులను చేసే పథకం ఇది!బాలెనో హైబ్రిడ్: ఫీచర్లు, ప్రత్యేకతలుమైలేజ్: ప్రస్తుతం బాలెనో లీటరుకు 22-23 కి.మీ మైలేజీ ఇస్తుండగా, కొత్త హైబ్రిడ్ వెర్షన్ 30 నుండి 35 కి.మీ పైగా మైలేజీ ఇచ్చే అవకాశం ఉంది.ఫీచర్లు: ఇందులో వైర్‌లెస్ ఛార్జింగ్, ఎలక్ట్రిక్ సన్‌రూఫ్, 360-డిగ్రీ కెమెరా, హెడ్స్-అప్ డిస్‌ప్లే వంటి ఆధునిక ఫీచర్లు ఉంటాయి. అదనంగా ఫ్రంట్ సీట్ వెంటిలేషన్ కూడా వచ్చే అవకాశం ఉంది.ధర సామాన్యులకు అందుబాటులో ఉంటుందా?ప్రస్తుతం మార్కెట్లో ఉన్న స్ట్రాంగ్ హైబ్రిడ్ కార్ల ధరలు రూ.20 లక్షల నుండి మొదలవుతున్నాయి. కానీ మారుతీ తన సొంత టెక్నాలజీతో వీటిని సామాన్యులకు చేరువ చేయాలని చూస్తోంది. సాధారణ పెట్రోల్ కారు కంటే హైబ్రిడ్ వెర్షన్ ధర రూ.1 లక్ష వరకు ఎక్కువగా ఉండవచ్చని తెలుస్తోంది. అంచనా ప్రకారం బాలెనో హైబ్రిడ్ ధర రూ.8 లక్షల నుండి రూ.13 లక్షల (ఆన్-రోడ్) మధ్య ఉండే అవకాశం ఉంది.పరిశ్రమ వర్గాల సమాచారం ప్రకారం, మారుతీ మొదట ‘ఫ్రాంక్స్’ లో ఈ టెక్నాలజీని పరిచయం చేసి, ఆ తర్వాత 2027 మధ్యలో బాలెనో హైబ్రిడ్‌ను లాంచ్ చేసే ప్లాన్‌లో ఉంది. ప్రభుత్వ పన్ను నిబంధనలు కూడా అనుకూలిస్తే, భారత రోడ్లపై మారుతీ హైబ్రిడ్ కార్ల హవా మొదలవ్వడం ఖాయం.

# ఒక్కరు కాదు బాబోయ్.. ఏకంగా నలుగురు




లక్నో సూపర్ జెయింట్స్ వర్సెస్ కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరిగిన 38వ మ్యాచ్‌లో ఈ వివాదం చోటుచేసుకుంది. ఇన్నింగ్స్ 5వ ఓవర్‌లో రఘువంశీ పరుగు కోసం ప్రయత్నించి, సగం దూరం వెళ్ళాక తన భాగస్వామి నిరాకరించడంతో వెనక్కి తిరిగాడు. అయితే, తిరిగి క్రీజులోకి వచ్చే క్రమంలో అతను తన పరుగు దిశను మార్చుకున్నాడని, కావాలనే ఫీల్డర్ విసిరిన బంతికి అడ్డుగా వెళ్ళాడని మూడో అంపైర్ భావించారు. రఘువంశీ 9 పరుగుల వద్ద ఉండగా అంపైర్ అతన్ని అవుట్‌గా ప్రకటించారు. ఈ నిర్ణయంపై కోల్‌కతా శిబిరం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.ఐపీఎల్ చరిత్రలో గతంలో ఇలాగే అవుటైన ప్లేయర్లు వీళ్లే..1. యూసుఫ్ పఠాన్ (కోల్‌కతా నైట్ రైడర్స్ -- 2013): ఐపీఎల్ చరిత్రలో ఈ పద్ధతిలో అవుటైన మొదటి ఆటగాడు యూసుఫ్ పఠాన్. 2013లో పుణే వారియర్స్ ఇండియాతో జరిగిన మ్యాచ్‌లో పఠాన్ అద్భుతంగా ఆడుతున్నాడు. అయితే, పరుగు తీసే క్రమంలో బౌలర్ బంతిని అందుకునే ప్రయత్నం చేయగా, పఠాన్ తన కాలితో బంతిని పక్కకు నెట్టాడు. ఇది క్షేత్రరక్షణను అడ్డుకోవడమేనని భావించిన అంపైర్లు అతన్ని అవుట్‌గా ప్రకటించారు. ఆ మ్యాచ్‌లో కోల్‌కతా 7 పరుగుల తేడాతో ఓటమి పాలైంది.2. అమిత్ మిశ్రా (ఢిల్లీ క్యాపిటల్స్ -- 2019): 2019 ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగుతున్న ఈ మ్యాచ్ చివరి ఓవర్‌లో అమిత్ మిశ్రా పరుగు కోసం ప్రయత్నిస్తూ పిచ్ మధ్యలో దిశ మార్చాడు. బౌలర్ ఖలీల్ అహ్మద్ విసిరిన బంతి వికెట్లకు తగలకుండా మిశ్రా అడ్డుగా వెళ్లడంతో అంపైర్లు అతనికి అవుట్ ఇచ్చారు. అయితే ఆ తర్వాత కీమో పాల్ ఫోర్ కొట్టి ఢిల్లీని గెలిపించాడు.3. రవీంద్ర జడేజా (చెన్నై సూపర్ కింగ్స్ -- 2024): గత ఏడాది రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా కూడా ఇదే రీతిలో అవుటయ్యాడు. రెండో పరుగు కోసం ప్రయత్నించి వెనక్కి తగ్గిన జడేజా, సంజూ శాంసన్ విసిరిన బంతికి అడ్డుగా పరుగెత్తాడు. జడేజా బంతిని చూస్తూనే తన దిశను మార్చుకున్నాడని థర్డ్ అంపైర్ నిర్ధారించి అవుట్ ఇచ్చారు. ఈ నిర్ణయం అప్పట్లో పెద్ద దుమారమే రేపింది.4. అంగ్‌క్రిష్ రఘువంశీ (కోల్‌కతా నైట్ రైడర్స్ -- 2026): తాజా వివాదంలో రఘువంశీ పేరు చేరింది. అయితే ఈ నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవ తున్నాయి. రఘువంశీ కేవలం క్రీజులోకి చేరడానికి మాత్రమే ప్రయత్నించాడని, పిచ్ దెబ్బతినకుండా ఉండేందుకే పక్కకు జరిగాడని అభిమానులు వాదిస్తున్నారు. కానీ అంపైర్లు మాత్రం నిబంధనలకే మొగ్గు చూపారు. క్రికెట్‌లో బ్యాటర్లు అవుట్ కావడానికి అనేక మార్గాలు ఉన్నప్పటికీ, ‘అబ్స్ట్రక్టింగ్ ద ఫీల్డ్’ అనేది చాలా అరుదుగా కనిపిస్తుంది. ఆటగాళ్ల ఉద్దేశపూర్వక చర్యల వల్ల ఇలా జరుగుతుందని అంపైర్లు భావిస్తారు. ఐపీఎల్ వంటి భారీ వేదికపై ఇలాంటి నిర్ణయాలు మ్యాచ్ ఫలితాలను శాసించే అవకాశం ఉండటంతో, ఆటగాళ్లు పరుగు తీసే సమయంలో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.

# బ్యాంక్ లోన్ కట్టలేకపోతున్నారా?




సొంత ఇల్లు అనేది ప్రతి ఒక్కరి కల. ఈ కల సాకారం కోసం చాలామంది హోమ్ లోన్ (గృహ రుణం) తీసుకుంటారు. అయితే ఉద్యోగం పోవడం, అనారోగ్యం లేదా ఇతర ఆర్థిక ఇబ్బందుల వల్ల కొన్నిసార్లు జువీ×లు చెల్లించడం కష్టమవుతుంది. అటువంటి పరిస్థితిలో బ్యాంకులు ఎలా స్పందిస్తాయి? మనకున్న మార్గాలేంటి? పూర్తి వివరాలు ఇక్కడ ఉన్నాయి.1. జువీ×లు ఆగిపోతే ఏం జరుగుతుంది?ఒకటి లేదా రెండు జువీ×లు: ఒకటి రెండు నెలలు చెల్లించకపోతే బ్యాంకులు ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌ల ద్వారా రిమైండర్లు పంపిస్తాయి. కొంత జరిమానా (గ్రావఖుశ్రీఎ) విధిస్తాయి.వరుసగా మూడు జువీ×లు: మీరు వరుసగా మూడు నెలలు లోన్ కట్టకపోతే, బ్యాంకులు ఆ రుణాన్ని చీూా (చీశీఅ-ూవతీటశీతీఎఱఅస్త్రూంంవ -- నిరర్థక ఆస్తి) గా గుర్తిస్తాయి. ఇది ప్రమాదకర సంకేతం.
సిబిల్ స్కోర్: లోన్ కట్టకపోతే మీ సిబిల్ స్కోర్ దారుణంగా పడిపోతుంది. భవిష్యత్తులో మీకు మరెక్కడా అప్పు పుట్టదు.2. బ్యాంకు తీసుకునే చట్టపరమైన చర్యలు రుణం చెల్లించలేరని బ్యాంకు నిర్ధారణకు వస్తే సర్ఫేసీ చట్టం ప్రకారం చర్యలు చేపడుతుంది. బ్యాంకు మీకు 60 రోజుల గడువుతో చివరి నోటీసు పంపుతుంది. ఆ గడువులోగా బకాయిలు చెల్లించాలి.
ఆస్తి స్వాధీనం: నోటీసు కాల పరిమితి ముగిసిన తర్వాత కూడా స్పందించకపోతే, కోర్టుతో సంబంధం లేకుండానే బ్యాంకు మీ ఆస్తిని స్వాధీనం చేసుకునే హక్కు కలిగి ఉంటుంది.
3. మీ ముందున్న మార్గాలు ఏమిటి?:
పరిస్థితి చేయి దాటకముందే మీరు ఈ క్రింది పద్ధతులను అనుసరించవచ్చు. 60 రోజుల గడువు ఉన్నప్పుడే బ్యాంకు అధికారులను కలిసి మీ ఆర్థిక పరిస్థితిని వివరించండి. జరిమానాతో కొంత సమయం అడగవచ్చు లేదా లోన్ రీస్ట్రక్చరింగ్ (వాయిదాల పెంపు) గురించి మాట్లాడవచ్చు.స్వయంగా విక్రయించడం: బ్యాంకు వేలం వేసే వరకు వేచి చూడకండి. బ్యాంకు వేలంలో తక్కువ ధర వచ్చే అవకాశం ఉంటుంది. మీరే స్వయంగా ఇంటిని అమ్మి, బ్యాంకు అప్పు తీర్చి, మిగిలిన సొమ్మును మీరు ఉంచుకోవడం ఉత్తమం.ఏజెంట్ల తనిఖీ: రికవరీ ఏజెంట్లు మీ ఇంటికి వస్తే భయపడకండి. వారి ఐడి కార్డు మరియు బ్యాంకు అథరైజేషన్ లెటర్ చూపమని అడిగే హక్కు మీకు ఉంది.4. ఇల్లు వేలం వేస్తే పరిస్థితి ఏంటి?బ్యాంకు మీ ఇంటిని వేలం వేసినప్పుడు, వచ్చిన సొమ్ములో నుంచి మొదట వారి అప్పును (వడ్డీతో సహా) మినహాయించుకుంటుంది. ఒకవేళ అప్పు కంటే ఎక్కువ సొమ్ము మిగిలితే, ఆ మిగిలిన మొత్తాన్ని చట్టప్రకారం కే తిరిగి ఇచ్చేయాలి.ఈఎంఐలు: భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలంటే.. మీ నెలవారీ ఆదాయంలో చూసుకోండి.డౌన్ పేమెంట్: ఇల్లు కొనేటప్పుడే కనీసం 30% నుండి 40% వరకు మీ సొంత డబ్బు (కట్టేలా ప్లాన్ చేయండి. దీనివల్ల లోన్ భారం తగ్గుతుంది.ఎమర్జెన్సీ ఫండ్: కనీసం 6 నెలల జువీ×లకు సరిపడా డబ్బును ఎమర్జెన్సీ ఫండ్‌గా పక్కన పెట్టడం ఉత్తమం.ఇన్సూరెన్స్: హోమ్ లోన్‌తో పాటు తప్పనిసరిగా లోన్ ఇన్సూరెన్స్ లేదా టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకోండి. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు కుటుంబం వీధిన పడకుండా ఉంటుంది.అప్పు తీర్చలేకపోవడం నేరం కాదు, అది ఒక ఆర్థిక ఇబ్బంది మాత్రమే. బ్యాంకుల నోటీసులకు భయపడి పారిపోకుండా, వారితో సంప్రదింపులు జరపడమే సరైన పరిష్కారం.

# మారనున్న ముంబై ఇండియన్స్ కెప్టెన్




భారతీయ లీగ్‌లో అత్యంత విజయవంతమైన జట్టుగా పేరుగాంచిన ముంబై ఇండియన్స్ ప్రస్తుత సీజన్‌లో లయను వెతుక్కునేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. ఇప్పటివరకు ఆడిన 7 మ్యాచ్‌లలో కేవలం రెండు విజయాలు మాత్రమే నమోదు చేసి, ఐదు మ్యాచ్‌లలో ఓటమిని చవిచూసింది. ఈ పేలవ ప్రదర్శన జట్టు అభిమానులను, క్రికెట్ విశ్లేషకులను ఆందోళన కు గురిచేస్తోంది. పాయింట్ల పట్టికలో ఈ జట్టు ఎనిమిదో స్థానానికి పడిపోవడంతో, తదుపరి దశకు చేరుకోవడం ఇప్పుడు ఆ జట్టుకు పెను సవాలుగా మారింది.వాంఖడే ఓటమిపై కెప్టెన్సీ వివాదం.ముఖ్యంగా సొంత మైదానమైన వాంఖడే స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి పాలవ్వడం జట్టుపై ఒత్తిడిని మరింత పెంచింది. ఈ ఓటమి తర్వాత సామాజిక మాధ్యమాల్లో హార్దిక్ పాండ్యా నాయకత్వంపై పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. గతంలో గుజరాత్ జట్టును విజేతగా నిలిపిన హార్దిక్, ముంబై జట్టును నడిపించడంలో విఫలమవుతున్నారని విమర్శకులు భావిస్తున్నారు. ఆశిష్ నెహ్రా వంటి దిగ్గజాల మార్గదర్శకత్వం లేకపోవడమే హార్దిక్ వైఫల్యానికి కారణమని కొందరు విశ్లేషిస్తున్నారు.జాంనగర్ పర్యటన వెనుక అసలు రహస్యం.చెన్నైతో మ్యాచ్ ముగిసిన వెంటనే ముంబై జట్టు సభ్యులందరూ అకస్మాత్తుగా గుజరాత్‌లోని జాంనగర్‌కు వెళ్లారు. ఈ పర్యటనతో యాజమాన్యం ఏదైనా కఠిన నిర్ణయం తీసుకోబోతోందని, కెప్టెన్‌ను మార్చే అవకాశం ఉందనే ఊహాగానాలు షికారు చేశాయి. అయితే, తాజా సమాచారం ప్రకారం ఈ పర్యటన కేవలం విశ్రాంతి కోసం మాత్రమేనని తెలుస్తోంది. తదుపరి మ్యాచ్‌కు ఐదు రోజుల సమయం ఉండటంతో, ఆటగాళ్ల మానసిక స్థితిని మెరుగుపరిచేందుకు, వారిని ఉత్తేజపరచేందుకు ఈ విహారయాత్రను ఏర్పాటు చేసినట్లు స్పష్టమవుతోంది.స్పష్టతనిచ్చిన క్రీడా నిపుణులు..జట్టులో విభేదా లు ఉన్నాయని వస్తున్న వార్తలను ప్రముఖ క్రీడా జర్నలిస్టులు కొట్టిపారేశారు. జట్టులో వాతావరణం ప్రశాంతంగా ఉందని, నాయకత్వ మార్పు గురించి యాజమాన్యం ఎలాంటి ఆలోచన చేయడం లేదని వారు ధృవీకరించారు. హార్దిక్ పాండ్యా సారథ్యంపై నమ్మకం ఉందని, కేవలం ఆటగాళ్ల మధ్య సమన్వయాన్ని పెంచడంపైనే దృష్టి సారించినట్లు సమాచారం. రోహిత్ శర్మ కూడా పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని, తదుపరి మ్యాచ్ లో కీలక పాత్ర పోషిస్తారని వెల్లడించారు.

# పెట్రోల్ కష్టాలు.. మూతపడుతున్న బంకులు.







అంతర్జాతీయంగా ఇరాన్-అమెరికా మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో దాని ప్రభావం ఏపీలోని పెట్రోల్ బంకులపై స్పష్టంగా కనిపిస్తోంది. యుద్ధం వస్తే చమురు ధరలు పెరగడమే కాకుండా, సరఫరా నిలిచిపోతుందనే భయంతో ప్రజలు ఒక్కసారిగా బంకుల వద్ద బారులు తీరారు. భయంతో ముందస్తుగా కొనడం కారణంగా రాష్ట్రంలో ఇంధన కొరత ఏర్పడింది.
ఏపీలో ప్రస్తుత పరిస్థితి: గణాంకాలతో సహా..
ఏపీ రాష్ట్రంలో మొత్తం 4,510 పెట్రోల్ బంకులు ఉండగా, వాటిలో దాదాపు 421 బంకులు (సుమారు 10 శాతం) స్టాక్ లేక బోర్డులు తిప్పేయడం ఆందోళన కలిగిస్తోంది.
పెరిగిన డిమాండ్: సాధారణ రోజులతో పోలిస్తే పెట్రోల్, డీజిల్ వినియోగం ఒక్కసారిగా 50 శాతం పైగా పెరిగింది.అమ్మకాల వివరాలు: సాధారణంగా రోజుకు 6,330 కిలో లీటర్ల పెట్రోల్ అమ్ముడవుతుండగా, శనివారం అది 10,345 కిలో లీటర్లకు చేరింది.
డీజిల్ విక్రయాలు కూడా 9,048 కిలో లీటర్ల నుండి ఏకంగా 14,156 కిలో లీటర్లకు పెరిగాయి.సరఫరా గతంలో కంటే 10 శాతం పెంచినప్పటికీ, వినియోగదారులు ట్యాంక్ ఫుల్ చేయించుకోవడమే కాకుండా అదనపు నిల్వలకు ప్రయత్నిస్తుండటంతో బంకుల్లో నిల్వలు త్వరగా నిండుకుంటున్నాయి.
సీఎం చంద్రబాబు సమీక్ష -- కీలక ఆదేశాలు
రాష్ట్రంలో నెలకొన్న ఈ అసాధారణ పరిస్థితిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. అధికారుల నుంచి క్షేత్రస్థాయి నివేదికలను కోరారుఆక్వా రంగానికి ఇబ్బందులు: ఆక్వా రైతులు డ్రమ్‌లలో డీజిల్ కొనుగోలు చేస్తారని, ప్రస్తుతం వారికి సరఫరా చేయడంలో సమస్యలు వస్తున్నాయని సీఎం దృష్టికి వచ్చింది. దీనిపై కలెక్టర్లు, ఫిషరీష్ శాఖ అధికారులు వెంటనే చర్చించి పరిష్కారం చూపాలని ఆదేశించారు.భయాలను తగ్గించే చర్యలు: ఇంధన సరఫరాపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, రద్దీని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే తీసుకున్న చర్యలు, ప్రస్తుత పురోగతిపై సాయంత్రంలోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.
ఆందోళన అవసరమా?యుద్ధ భయాలు అంతర్జాతీయ మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం, చమురు కంపెనీలు సరఫరాను క్రమబద్ధీకరించే ప్రయత్నంలో ఉన్నాయి. ప్రజలు అనవసరంగా భయపడి నిల్వలు పెంచుకోవడం వల్ల నిజమైన అవసరం ఉన్నవారికి ఇంధనం దొరకని పరిస్థితి ఏర్పడుతోంది. కాబట్టి, సంయమనం పాటించడం ఉత్తమం.



## ఫ్యాషన్ ప్రపంచంలో కియారా ప్రయోగం.

కియారా ధరించిన ఒక లెదర్ కోర్సెట్ డ్రెస్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. వేసవిలో లెదర్ దుస్తులు ధరించడం అంటే సాహసమనే చెప్పాలి, కానీ కియారా దానిని ఎంతో సులువుగా, స్టైలిష్‌గా ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ డ్రెస్ లో ఆమె ఎంతో గంభీరంగా కనిపిస్తూనే, తన అందంతో కట్టిపడేస్తోంది. ఎక్కడా అతిగా అనిపించకుండా, కేవలం ఆకృతితోనే మాట్లాడేలా ఈ దుస్తులను రూపొందించారు.వేసవిలో లెదర్..మనం లెదర్ దుస్తులను చూడగానే అవి ఎంతో వేడిగా ఉంటాయని భావిస్తాం. కానీ కియారా ఎంచుకున్న యాంటీడోట్ స్పేస్ లెదర్ కోర్సెట్ వేసవికి తగ్గట్టుగా రూపొందించబడింది. ఇది శరీరాన్ని చక్కగా హత్తుకుంటూనే, ఎక్కడా బరువుగా అనిపించదు. దీనికి ఉన్న హార్ట్ ఆకృతిలోని మెడ భాగం ఆ లెదర్ ఇచ్చే కఠినమైన రూపాన్ని కొంత మెత్తబరిచి, అందంగా చూపిస్తోంది. ఈ కోర్సెట్ కింద ఆమె ధరించిన పల్చని లేస్ స్కర్ట్ ఈ లుక్ కి అసలైన ఆకర్షణ. ఆ స్కర్ట్ లో ఉన్న పూల డిజైన్ మరియు పల్చటి స్వభావం వల్ల గాలి ఆడేందుకు వీలుంటుంది, తద్వారా వేడి తగలకుండా ఉంటుంది. ఇది ఒక తెలివైన ఫ్యాషన్ నిర్ణయం అని చెప్పవచ్చు.సాధారణంగా ఇలాంటి దుస్తులకు ఎక్కువ అలంకరణ అవసరం లేదు. కియారా కూడా అదే సూత్రాన్ని పాటించింది. మెడలో కొన్ని బంగారు గొలుసులను పొరలు పొరలుగా ధరించి, తన అందాన్ని మరింత పెంచుకుంది. జుట్టును వదులుగా వదిలేసి, సహజమైన మేకప్ తో ఎంతో తాజాగా కనిపిస్తోంది. లెదర్, లేస్ వంటి భిన్నమైన పదార్థాలను కలపడం వల్ల ఈ అవుట్‌ఫిట్ ఎంతో కొత్తగా అనిపిస్తోంది.ఫ్యాషన్ చిట్కాలుకియారా అద్వానీ కేవలం ఆధునిక దుస్తులకే పరిమితం కాకుండా, భారతీయ సాంప్రదాయ దుస్తులను కూడా అంతే అద్భుతంగా ధరిస్తుంది. చీరలకు ఆధునిక బ్లౌజులు లేదా కోర్సెట్ టాప్స్ జత చేయడం ఆమె ప్రత్యేకత. ఇది పెళ్లిళ్లు లేదా ఇతర వేడుకలకు ఎంతో అనువైన లుక్ ఇస్తుంది. ఇక వేసవిలో లెదర్ వాడాలనుకునే వారికి ఆమె కొన్ని చిట్కాలను అందిస్తోంది. పల్చని, మెత్తని లెదర్ ను ఎంచుకోవడం, దానిని కాటన్ లేదా షిఫాన్ వంటి గాలి ఆడే బట్టలతో కలిపి ధరించడం వల్ల వేసవిలోనూ లెదర్ ఫ్యాషన్ ను ఆస్వాదించవచ్చు.అలాగే లెదర్ దుస్తులు ధరించినప్పుడు అలంకరణ తక్కువగా ఉంటేనే ఆ దుస్తులకు సరైన గుర్తింపు లభిస్తుంది. నలుపు రంగు మాత్రమే కాకుండా బ్రౌన్ లేదా ఇతర రంగులను కూడా ప్రయత్నించవచ్చు. కియారా తన ప్రతి అడుగులోనూ ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శిస్తూ, వయసుతో లేదా కాలంతో సంబంధం లేకుండా తనదైన ముద్ర వేస్తోంది. ఆమె ఫ్యాషన్ సెన్స్ నేటి తరం యువతులకు ఎంతో స్ఫూర్తినిస్తుంది. వేసవిలో కూడా లెదర్ ధరించి మెరిసిపోవచ్చని ఆమె నిరూపించింది. సరైన అవగాహన, స్టైలింగ్ ఉంటే ఏ రకమైన దుస్తులనైనా మనం ఎంతో హుందాగా ధరించవచ్చని కియారా అద్వానీ మరోసారి చాటి చెప్పింది.

## ఆ స్పోర్ట్స్‌లో తోపు.. నేషనల్ లెవల్‌లో ఆడింది



సినిమా ఇండస్ట్రీలోకి రాక ముందు చాలా మంది రకరకాల పనులు చేశారు. కొంతమంది ఉద్యోగం చేశారు. మరికొంతమంది బిజినెస్ లు చేశారు. అలాగే మరికొంతమంది మంది స్పోర్ట్స్ నుంచి కూడా సినిమాల్లోకి వచ్చారు. సుదీర్ బాబు బ్యాడ్మెంట్ లో తోపు, అలాగే శ్రీవిష్ణు క్రికెట్ లో మంచి ప్లేయర్.. ఇప్పుడు సినిమాల్లో చేస్తున్నారు. అలాగే ఈ హీరోయిన్ కూడా స్పోర్ట్స్ లో తోపు.. కానీ ఇప్పుడు హీరోయిన్ గా ఇండస్ట్రీని దున్నేస్తుంది. చిన్న తనం నుంచి గోల్ఫ్ లో ఆమె మంచి క్రీడాకారిణి జూనియర్ నేషనల్ లెవల్ పోటీల్లో కూడా పాల్గొందట ఈ అందాల భామ. అయితే గోల్ఫ్ లో మంచి ఫ్యూచర్ ఉన్నప్పటికీ సినిమాల్లోకి రావాలని దాన్ని పక్కన పెట్టేశా అని తెలిపింది. ఇంతకూ ఆమె ఎవరు అని అనుకుంటున్నారు. ఆమె మరెవరో కాదు స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగులో రకుల్ ప్రీత్ తక్కువ సమయంలోనే స్టార్ గా మారింది.

చిన్న తనం నుంచి గోల్ఫ్ లో ఆమె మంచి క్రీడాకారిణి జూనియర్ నేషనల్ లెవల్ పోటీల్లో కూడా పాల్గొందట ఈ అందాల భామ. అయితే గోల్ఫ్ లో మంచి ఫ్యూచర్ ఉన్నప్పటికీ సినిమాల్లోకి రావాలని దాన్ని పక్కన పెట్టేశా అని తెలిపింది. ఇంతకూ ఆమె ఎవరు అని అనుకుంటున్నారు. ఆమె మరెవరో కాదు స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగులో రకుల్ ప్రీత్ తక్కువ సమయంలోనే స్టార్ గా మారింది.
వరుస సినిమాలతో స్టార్ డమ్ తెచ్చుకుంది. ఎన్టీఆర్, అల్లు అర్జున్, మహేష్ బాబు, రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోల సరసన నటించి మంచి హిట్స్ అందుకుంది. కెరీర్ పీక్ లో ఉండగానే బాలీవుడ్ వైపు అడుగులేసింది. అక్కడ పలు సినిమాల్లో మెరిసింది. ఆతర్వాత పెళ్లి చేసుకొని సెటిల్ అయ్యింది ఈ ముద్దుగుమ్మ. కాగా పెళ్లి తర్వాత సినిమాల స్పీడ్ తగ్గించింది. తెలుగులో రకుల్ ప్రీత్ సింగ్ కనిపించి చాలా కాలం అయ్యింది. అంతే కాదు వరుసగా ఈ అమ్మడు నటించిన సినిమాలు ఫ్లాప్ అవ్వడంతో ఆఫర్స్ కూడా తగ్గుతూ వచ్చాయి.వరుస సినిమాలతో స్టార్ డమ్ తెచ్చుకుంది. ఎన్టీఆర్, అల్లు అర్జున్, మహేష్ బాబు, రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోల సరసన నటించి మంచి హిట్స్ అందుకుంది. కెరీర్ పీక్ లో ఉండగానే బాలీవుడ్ వైపు అడుగులేసింది. అక్కడ పలు సినిమాల్లో మెరిసింది. ఆతర్వాత పెళ్లి చేసుకొని సెటిల్ అయ్యింది ఈ ముద్దుగుమ్మ. కాగా పెళ్లి తర్వాత సినిమాల స్పీడ్ తగ్గించింది. తెలుగులో రకుల్ ప్రీత్ సింగ్ కనిపించి చాలా కాలం అయ్యింది. అంతే కాదు వరుసగా ఈ అమ్మడు నటించిన సినిమాలు ఫ్లాప్ అవ్వడంతో ఆఫర్స్ కూడా తగ్గుతూ వచ్చాయి.ఇదిలా ఉంటే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో రకుల్ మాట్లాడుతూ.. మాది ఆర్మీ బ్యాగౌండ్ ఫ్యామిలీ.. చిన్నప్పుడు పెద్దగా సినిమాలు చూసేదాన్ని కాదు. ఎక్కువగా హిందీలోనే సినిమాలు చూసేదాన్ని.. కెరీర్ బిగినింగ్ లో కూడా హిందీ సినిమాలే చేస్తాను అని చెప్పేదాన్ని.. ఆతర్వాత నిర్మాతలు మా నాన్నతో మాట్లాడి మంచి హీరోయిన్ అవుతుంది. లక్షల్లో రెమ్యునరేషన్ తీసుకోవచ్చు అని చెప్పారు.ఆ డబ్బుతో కారు కొనాలి అనిపించింది అని సరదాగా చెప్పుకొచ్చింది రకుల్. ఇదిలా ఉంటే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో రకుల్ మాట్లాడుతూ.. మాది ఆర్మీ బ్యాగౌండ్ ఫ్యామిలీ..



## పెద్ది స్పెషల్ సాంగ్ పై క్లారిటీ ఇచ్చిన డైరెక్టర్ బుచ్చిబాబు

టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ మూవీ అంటే ఠక్కున గుర్తొచ్చే సినిమా పెద్ది. ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే చాలా కాలంగా వాయిదా పడుతూ వస్తున్న 'పెద్ది' సినిమా జూన్ నెలలో విడుదలవుతుందని గతంలోనే ప్రకటించినప్పటికీ, కచ్చితమైన తేదీపై సందిగ్ధత నెలకొంది. తాజాగా ధనుష్ నటించిన 'కర' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న దర్శకుడు బుచ్చిబాబు, 'పెద్ది' సినిమాను జూన్ 25, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. దీంతో మెగా అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఈ మూవీలో స్పెషల్ సాంగ్ షూటింగ్ జరుగుతుందని చెప్పాడు. ఈ ప్రకటనలతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.ఒక పల్లెటూరి క్రీడల నేపథ్యంలో (ఎఅశ్రీశ్రీఖస్త్రవ ూజూశీఱం దీుఎఎఎఏతీశీజూ) ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ ఈ సినిమాలో ఒక కీలక పాత్రలో కనిపించబోతుండగా, జగపతిబాబు వంటి ప్రముఖ నటులు ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ భారీ చిత్రానికి ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుని చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ఒక క్రేజీ స్పెషల్ సాంగ్ చిత్రీకరణ జరుగుతుందని, దానిపై కూడా త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామని బుచ్చిబాబు తెలిపారు.'ఉప్పెన' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న సినిమా కావడం, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరో కావడంతో 'పెద్ది'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. విడుదల తేదీ ఖరారు కావడంతో ఇక సినిమా ప్రమోషన్ల జోరు పెరగనుందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ధనుష్ నటిస్తున్న కర చిత్రాన్ని తెలుగు, తమిళంలో ఏకకాలంలో రిలీజ్ చేయనున్నారు. ఈనెల 30న ఈ చిత్రం అడియన్స్ ముందుకు రానుంది.

## వేదం, మిరపకాయ్ సినిమాల్లో నటించిన దీక్షా సేత్ గుర్తుందా



పుట్టింది ఢిల్లీలో అయినా, పెరిగింది మాత్రం భారతదేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో. ఒకప్పుడు 'వేదం' వంటి సినిమాలతో యూత్ కలల రాజకుమారిగా వెలిగిన ఆ సుందరి ప్రయాణం ఇప్పుడు ఒక కొత్త మలుపు తీసుకుంది. ఆమె ఒకప్పుడు టాలీవుడ్ లో మోస్ట్ ప్రామిసింగ్ హీరోయిన్. 'స్టైలిష్ స్టార్' సరసన ఒక వినూత్నమైన పాత్రలో కనిపించి మెప్పించింది. సముద్ర గర్భంలో దాగి ఉన్న ప్రాచీన ఓడల శకలాలను, చరిత్రను వెలికితీసే 'మెరైన్ ఆర్కియాలజిస్ట్' అవ్వాలని కలలు కనింది. కానీ విధి మరోలా తలచింది. ఒక కాలేజ్ ఈవెంట్ లో ఆమెను చూసిన ఒక స్కౌట్, ఆమె జీవిత గమనాన్నే మార్చేశారు. అలా వెండితెరపై 'పూజ'గా మన ముందుకు వచ్చిన ఆ అందాల నటి మరెవరో కాదు.. దీక్షా సేత్.1990 ఫిబ్రవరి 14న ఢిల్లీలో జన్మించిన దీక్షా సేత్ బాల్యం అంతా ప్రయాణాలతోనే గడిచింది. ఆమె తండ్రి ఐటీసీ లిమిటెడ్ లో పనిచేయడం వల్ల ఆయనకు తరచుగా బదిలీలు అయ్యేవి. ఫలితంగా ముంబై, చెన్నై, కోల్‌కతా, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ ఇలా భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో ఆమె నివసించింది. కేవలం ఇండియాలోనే కాదు, కొన్నాళ్లు నేపాల్‌లోని ఖాట్మండులో కూడా ఉంది. ఈ భిన్నమైన వాతావరణాల్లో పెరగడం వల్ల ఆమెకు విభిన్న సంస్కృతులపై అవగాహన పెరిగింది.



మారుతి యానిమేషన్ నుంచి సినీ పరిశ్రమలోకి వచ్చిన తీరు, ఆయన జీవిత ప్రయాణం పలు ఆసక్తికర మలుపులతో నిండి ఉంది. 2ఐ యానిమేషన్ చేస్తుండగా ఆయనకు అల్లు అరవింద్ కుటుంబంతో పరిచయం ఏర్పడింది. అల్లు అరవింద్ ఆహ్వానం మేరకు అల్లు అర్జున్, బన్నీకి డ్రాయింగ్ నేర్పడానికి వెళ్లారు. అల్లు అర్జున్ డ్రాయింగ్‌ను చాలా బాగా వేస్తాడని, యానిమేషన్‌పై కూడా అతనికి ఆసక్తి ఉందని మారుతి వెల్లడించారు. ఒక సంవత్సరం పాటు ఎంతో నిబద్ధతతో డ్రాయింగ్ నేర్చుకున్న అల్లు అర్జున్, వ్యాన్‌కోర్ యూనివర్శిటీలో యానిమేషన్ కోర్సులో చేరాలని కూడా భావించాడని మారుతి తెలిపారు.అల్లు అరవింద్ స్వయంగా మారుతిని కూడా స్పాన్సర్ చేయడానికి ముందుకొచ్చారని పేర్కొన్నారు. అయితే, అల్లు అర్జున్ తరువాత సినిమా రంగం వైపు మళ్లారు. ఈ క్రమంలో మారుతికి దర్శకత్వం పట్ల ఆసక్తి కలిగింది. తాను అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేరాలనుకుంటున్నట్లు అల్లు అరవింద్‌ను సంప్రదించారు. అల్లు అరవింద్ పవన్ కళ్యాణ్ వద్దకు కూడా పంపించారని, కానీ అంతకుముందు ఒక ముఖ్యమైన సలహా ఇచ్చారని మారుతి గుర్తు చేసుకున్నారు. ఇండస్ట్రీలో వందల మంది కో-డైరెక్టర్లు, అసోసియేట్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు ఉంటారని అన్నారు.అల్లు అరవింద్ స్వయంగా మారుతిని కూడా స్పాన్సర్ చేయడానికి ముందుకొచ్చారని పేర్కొన్నారు. అయితే, అల్లు అర్జున్ తరువాత సినిమా రంగం వైపు మళ్లారు. ఈ క్రమంలో మారుతికి దర్శకత్వం పట్ల ఆసక్తి కలిగింది. తాను అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేరాలనుకుంటున్నట్లు అల్లు అరవింద్‌ను సంప్రదించారు. అల్లు అరవింద్ పవన్ కళ్యాణ్ వద్దకు కూడా పంపించారని, కానీ అంతకుముందు ఒక ముఖ్యమైన సలహా ఇచ్చారని మారుతి గుర్తు చేసుకున్నారు. ఇండస్ట్రీలో వందల మంది కో-డైరెక్టర్లు, అసోసియేట్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు ఉంటారని అన్నారు.ప్రతి సంవత్సరం వందలాది సినిమాలు వస్తుంటే అందులో విజయవంతమయ్యే దర్శకులు ఒకరో, ఇద్దరో ఉంటారని అల్లు అరవింద్ వివరించారు. ఆ ఒకరిద్దరిలో నువ్వు ఉంటావన్న నమ్మకం ఉంటేనే దర్శకత్వంలోకి వెళ్ళు అని చెప్పిన మాట తన జీవితాన్ని ప్రభావితం చేసిందని మారుతి అన్నారు. తన జీవితంలో అదృష్టం కన్నా కష్టమే ఎప్పుడూ తోడుగా ఉందని, కష్టపడినప్పుడే విజయం, గుర్తింపు లభిస్తాయని మారుతి తన దృక్పథాన్ని పంచుకున్నారు. రాజమౌళి, చిరంజీవి వంటి కష్టపడి పైకి వచ్చిన లెజెండరీ వ్యక్తులను ఉదాహరణగా పేర్కొన్నారు. కలలు కనడం సులభమే కానీ, వాటిని నిజం చేసుకోవడానికి 18 గంటలు కష్టపడటం ముఖ్యమని చెప్పారు.

## అల్లు అర్జున్ డ్రాయింగ్ సూపర్ వేస్తాడు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com